AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 153 | గురువారం 25, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## వచ్చే నెలలోనే మెగా డిఎస్సీ

వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్ట్‌లను భర్తీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకోసం కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.

వార్త 2లో



## ఇండియా కూటమిలో లుకలుకలు

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ
బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

పశ్చిమ బంగా ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు.

వార్త 2లో

# సీఎం రేవంత్‌రెడ్డితో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ

## మూసీ అభివృద్ధిపై చర్చించిన సిఎం



**హైదరాబాద్**, అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్‌తో భేటీ అయ్యారు. లండన్‌లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు సీఎం అలెక్స్ ఎల్లిస్‌తో తన ఆలోచనలను పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు. అదే మోడల్‌లో హైదరాబాద్‌లో మూసీ నదిని పునరుజ్జీవింప జేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా మూసీ నదిని అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. కాగా, రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, ఎకో టూరిజానికి తమ సహకారం ఉంటుందని ఎల్లిస్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమిషనర్ గారేత్ వైన్ ఒవేన్, తదితరులు పాల్గొన్నారు.

వివరాలు 2లో..



## ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

● సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి
● బిఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కెటిఆర్ చురకలు

# బిఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు

● మెదక్ సీటు కోసం కవిత పట్టు
● అంతర్గత కుమ్ములాటల్లో కెసిఆర్ కుటుంబం
● హరీష్ ప్రోద్బలంతోనే సిఎంతో ఎమ్మెల్యేల భేటీ
● బిజెపి నేత రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

2లో



మెదక్ ఎంపీ సీటుకోసం కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నా యని బీజేపీ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మెదక్ నుంచి పోటీకి ఎమ్మెల్సీ కవిత పట్టుబడుతోందని అందుకే హరీష్ రావు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు. మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు పంపించింది కూడా హరీష్ రావేనని అన్నారు. మెదక్ జిల్లాలో గెలుస్తామన్న భరోసాతోనే కవిత పట్టుదలతో ఉందని, దీనిని హరీష్ రావు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు హరీష్ రావుకు తెలియకుండానే సీఎంను కలిశారా అని రఘునందన్ ప్రశ్నించారు. వాళ్ళతో బలవంతంగా ప్రెస్ మీట్ పెట్టించారని అన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్**,అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎంపీ బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదలకు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 50 రోజులు కావస్తున్నా సర్పంచుల పెండింగ్ బిల్లులపై దృష్టి సారించకపోవడం దురదృష్టకరమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సర్పంచుల పెండింగ్ బిల్లులను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. ఈ అంశాన్ని పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సర్పంచుల సంఘం ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని బండి సంజయ్ కోరారు.



# మేం పార్టీ మారడం లేదు

సమస్యలపై చర్చకు సిఎం రేవంత్‌తో భేటీ
ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వెల్లడి

తాము పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. మంగళవారం సీఎంను కలిసి నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరినట్లు స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

పేజీ 2లో



## రాహుల్ భద్రతపై అమిత్ షాకు లేఖ రాసిన ఖర్గే

**ఢిల్లీ**,అక్షిత ప్రతినిధి :

అసోంలో బీజేపీ ప్రభుత్వం, రాహుల్ గాంధీ మధ్య వాడీవేడి వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే రంగంలోకి దిగారు. అసోంలో రాహుల్ గాంధీ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. అసోంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా రాహుల్ కు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, అనేక భద్రతా లోపాలు వెలుగుచూశాయని ఖర్గే వివరించారు. ఆ మేరకు అనేక ఘటనలను తన లేఖలో ప్రస్తావించారు. ముఖ్యంగా, జనవరి 22న నాగావ్ జిల్లాలో రాహుల్ గాంధీ కాన్వాయ్ ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారని, వారు రాహుల్ గాంధీకి అత్యంత సమీపానికి వచ్చారని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు.

## హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

వార్త 2లో

# సిఎంకు కిషన్ రెడ్డి లేఖ



భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ పక్రియ చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ పక్రియ చేపట్టాలని ఆ లేఖలో కోరారు. భారతమాల పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్మించే జాతీయ రహదారులకు భూ సేకరణ చేయాల్సి ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఎన్‌హెచ్‌ఏఐ)కి 50 శాతం నిధులు జమ చేయాలని కిషన్ రెడ్డి కోరారు.

వార్త 2లో

# వచ్చే నెలలోనే మెగా డిఎస్సీ

## మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రడ్డి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకోసం కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అననారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతలు ఐదు ఆరు నెలల్లో తీహార్ జైల్లో ఉంటారని అన్నారు. కేటీఆర్ కారు సర్వీసింగ్‌కి పోయిందని అంటున్నారని కారు సర్వీసింగ్ కు కాదు ఫిట్ నెస్ అయిపోయి స్క్రాప్ కింద షెడ్డుకు పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై అక్కసుతో మాట్లాడుతున్నారని అన్నారు.గందమల్ల ప్రాజెక్టును పూర్తి చేసి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గనికి వచ్చిన మొదటిసారి 100 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.

# ఇండియా కూటమిలో లుకలుకలు

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ

## బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా, అక్షిత ప్రతినిధి :**

పశ్చిమ బంగా ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు. బెంగాల్లో బిజెపిని ఓడించాలంటే తాను ఒంటరి పోరాటం చేయడమే మంచిదని నిర్ణయించానని అన్నారు. అందుకే ఈ సారి జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 42 సీట్లకు సంబంధించి కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే పొత్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ తో కలిసి కాకుండా ఈ సారికి ఒంటరిగానే ఎన్నికల బరిలో పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి తనకు సమాచారం లేదని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కాగా.. మమతా బెనర్జీపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె అవకాశవాది అని విమర్శించారు. దీదీ సహకారం లేకుండానే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని ఆయన కోరారు. అధిర్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో గందరగోళం నెలకొంది. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ కేవలం రెండు సీట్లు మాత్రమే ఆఫర్ చేశారని, సీట్ల కోసం కాంగ్రెస్ వెంపర్లాడదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మింట్ కాంపౌడ్ ప్రెస్‌లో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సచివాలయం వెనక ఉన్న నగరంలోని మింట్ కాంపౌండ్‌లో గల ప్రభుత్వ పుస్తక ముద్రణా కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బుధవారం తెల్లవారుజామున కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పుస్తకాలు ముద్రించే యంత్రాలు, పలు పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో రావడంతో మంటలు త్వరితగతిన అదుపులోకి వచ్చాయి. అయితే కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని అగ్నిమాపక శాఖ అధికారులు అనుమానిస్తున్నారు.

# హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

## ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేపట్టడం కలకలం రేపుతున్నది. బుధవారం హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శివ బాలకృష్ణపై ఆదాయం మించి ఆస్తుల కేసును ఏసీబీ నమోదు చేసింది. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 20 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. అమీర్‌పేటలోని హెచ్‌ఎండీఏ కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు చేస్తోంది. శివ బాలకృష్ణ ఇళ్లు, బంధువుల ఇళు,, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. శివ బాలకృష్ణ తన పదవిని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించినట్లుగా ఏసీబీ గుర్తించింది. హెచ్‌ఎండీఏ ప్లానింగ్ విభాగంలో బాలకృష్ణ కీలక స్థానంలో పనిచేసిన విషయం తెలిసిందే. బాలకృష్ణ.. పదవిని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించినట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి. దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## త్వరగా రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ చేపట్టాలంటూ సిఎంకు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్, భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ పక్రియ చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ పక్రియ చేపట్టాలని ఆ లేఖలో కోరారు. భారతమాల పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్మించే జాతీయ రహదారులకు భూ సేకరణ చేయాల్సి ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఎన్‌హెచ్‌ఏఐ)కి 50 శాతం నిధులు జమ చేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఇవే అంశాలకు సంబంధించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. అప్పటి ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆ ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల రెండు భాగాలుగా 347.84 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించాల్సి ఉంది. ఫస్ట్ ఫేజ్ కింద 158.64 కిలోమీటర్ల ఉత్తర భాగానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి హోదా ప్రకటించింది. 70 శాతానికి పైగా భూ సేకరణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలని గతంలో ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి. రహదారి నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. యుటిలిటీస్ కింద రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో అడ్డంగా వచ్చే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, టెలికం లైన్లను తొలగించడం తరలింపు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలి.

# బిఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు

## మెదక్ సీటు కోసం కవిత పట్టు

## అంతర్గత కుమ్ములాటల్లో కెసిఆర్ కుటుంబం

## హరీష్ ప్రోద్బలంతోనే సిఎంతో ఎమ్మెల్యేల భేటీ

## బిజెపి నేత రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**



మెదక్ ఎంపీ సీటుకోసం కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నా యని బీజేపీ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మెదక్ నుంచి పోటీకి ఎమ్మెల్సీ కవిత పట్టుబడుతోందని అందుకే హరీష్ రావు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు. మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు పంపించింది కూడా హరీష్ రావేనని అన్నారు. మెదక్ జిల్లాలో గెలుస్తామన్న భరోసాతోనే కవిత పట్టుదలతో ఉందని, దీనిని హరీష్ రావు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు హరీష్ రావుకు తెలియకుండానే సీఎంను కలిశారా అని రఘునందన్ ప్రశ్నించారు. వాళ్ళతో బలవంతంగా ప్రెస్ మీట్ పెట్టించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు త్వరలో మొత్తం కాంగ్రెస్ లో చేరుతారని.. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ జీరో అవుతుందని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా బీఆర్ఎస్ పార్టీ నేతలకు జ్ఞానం రాలేదన్నారు. పార్టీ మీద పెత్తనం కోసం ఒకరిపై ఒకరు ఆధిపత్య పోరు జరుపుతున్నారని విమర్శించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని కలవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాము పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు. నియోజక అభివృద్ధి కోసం సీఎంను, మంత్రులను కలవటం తమ బాధ్యతని తెలిపారు. తాము పార్టీ మారుతున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని అందుకే వివరణ ఇస్తున్నామని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మెదక్ ఎంపీ సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడం ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆ నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న వార్త సంచలనాన్ని రేపుతోంది. ఈ క్రమంలో ఈ వ్యవహారంపై దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు స్పందిస్తూ.. బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖర్మ సిద్ధాంతం ఇప్పుడు బీఆర్ఎస్‌కు అనుభవంలోకి వస్తోందని.. ఎవరు చేసుకున్నది వారికే తిరిగి వస్తుందన డానికి ఆ నలుగురు ఎమ్మెల్యేలు సీఎంను కలవడమే నిదర్శనమన్నారు. భూమి గుండ్రంగా ఉంటదని.. మనమేం చేస్తే అదే తిరిగి వస్తుందంటే ఇదే అని చెప్పుకొచ్చారు. మెజారిటీ ఉన్నా కూడా అప్పుడు బీఆర్ఎస్ చేసిన పని ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు. పార్టీలను చీల్చడానికి, ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి బీఆర్ఎస్‌కు ఏడేండ్లు పడితే... కాంగ్రెస్‌కు ఏడు నెలలు కూడా పట్టడం లేదన్నారు. హరీశ్‌రావు ప్రోద్భలం లేకుండా వీరు వెళ్తారా అని బీజేపీ నేత ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో బావ బామ్మర్దులకు పడటం లేదన్నారు. కవిత మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నట్లు వార్తలు రావడంతో జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు అలెర్ట్ అవుతున్నారన్నారు. హరీష్‌రావు ప్రోద్భలం లేకుండా వారంతా సీఎంను కలిసే అవకాశం లేదన్నారు. ప్రజలు తిరస్కరించిన తరువాత కూడా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రావడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పెద్ద జీరో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రోటోకాల్ అంటే ఏమిటో తమకు నిన్నటి వరకు గుర్తు లేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కనీసం అభివృద్ధికి నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ దుష్ట సంప్రదాయం తెచ్చింది బీఆర్ఎస్ అని విరుచుకుపడ్డారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అది మూసీ, బంగాళాఖాతంలో వేసినట్లే అని అన్నారు. 2009 లో కేసీఆర్ అధ్యక్ష పీఠం గుంజుకోవడానికి జరిగిన కొట్లాట మళ్ళీ ఇప్పుడు ఆ పార్టీలో జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం మొన్నటి ఎన్నికలతో ముగిసిందన్నారు. అధికారం కోల్పోయినా ఇంకా తాము అధికార పార్టీ అన్నట్లుగా వారు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటనడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అయితే ఇక ఎన్నికల అవసరం ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీకి ఈసారి రాష్ట్రంలో 16 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు 12 సీట్లు అనడం భ్రమ అని.. 90 సీట్లతో అధికారంలో ఉన్నప్పుడే ఆ పార్టీకి సింగిల్ డిజిట్ వచ్చిందన్నారు. ఇప్పుడు ఆ పార్టీని గల్లీలో కాంగ్రెస్ రానియదని.. ఢిల్లీలో బీజేపీ రానియదని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# మేం పార్టీ మారడం లేదు

## సమస్యలపై చర్చకు సిఎం రేవంత్‌తో భేటీ

## ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తాము పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. మంగళవారం సీఎంను కలిసి నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరినట్లు స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు మంగళవారం సాయంత్రం సీఎంను ఆయన నివాసంలో కలిశారు. ఒకేసారి నలుగురు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు రేవంత్ ను కలవడంపై ఆసక్తి నెలకొంది. వారు పార్టీ మారుతున్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీనిపై తెలంగాణ భవన్ లో బుధవారం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టత ఇచ్చారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని.. కేసీఆర్ వెంటే ఉంటామని చెప్పారు. ప్రొటోకాల్ కోసం, తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసమే సీఎం రేవంత్‌ని కలిసినట్టు వివరణ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడిగా మీడియా సమావేశంలో వెల్లడించారు. తమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంతో పూర్తి విశ్వాసంతో పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ గడ్డ అని, ఆ నమ్మకంతోనే 10 స్థానాల్లో 7 చోట్ల బీఆర్ఎస్‌ను గెలిపించారని ఆమె అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ఆమె అన్నారు. రాజకీయ దురుద్దేశంతో కొంతమంది ప్రచారం చేస్తున్నారని ఆమె ఖండించారు. మా పార్టీ నాయకత్వానికి మా మీద ఎలాంటి అపనమ్మకం లేదు. కానీ గందరగోళం సృష్టించాలనే ప్రయత్నంతో ఈ ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధిష్ఠానానికి నలుగురు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వబోతున్నారని వార్తలు వస్తున్నాయి. అలాంటిదేమీ లేదు. ఎవరికీ వివరణ ఇవ్వడంలేదు. మాపై పార్టీకి నమ్మకం. మాకు కూడా పార్టీపై నమ్మకం, గౌరవం ఉన్నాయని సునీతా లక్ష్మా రెడ్డి తెలిపారు. ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నాను. ఎవరికీ వివరణ ఇవ్వడానికి రాలేదు. ప్రజల్లో ఒక గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మా నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఎలాంటి గందరగోళానికి గురికావొద్దు. దురుద్దేశంతో లేనిపోని మాటలు చెప్తున్నారు. అప్రతిష్ఠపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. సీఎం గారితో నిన్న ప్రోటోకాల్, మాకు ఎస్కార్ట్, పైలెటింగ్ ఇవ్వడంలేదని చెప్పాం. అదేవిధంగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎంతో మాట్లాడాం అని సునీతా లక్ష్మారెడ్డి వివరించారు. 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని, తామే చేర్చుకోవడానికి సిద్ధంగా లేమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించిన నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారుతున్నారంటూ పార్టీ వర్గాల్లో ప్రచారం జోరుగా సాగిన విషయం తెలిసిందే.

# ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

## సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి

## బిఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కెటిఆర్ చురకలు

**కరీంనగర్,**

:ప్రజలను కించపరిచేలా మాట్లాడొద్దని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలను తప్పుపట్టేలా పోస్టులు పెట్టవద్దన్నారు. ప్రజలు ఎప్పుడూ తప్పు చేయరని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '2001 ఏప్రిల్ 27 నాడు జలదృశ్యంలో పార్టీ పుట్టిన నాడు మొదటి సమావేశం జరిగింది. ఆ నాడు ఉద్యమానికి ఊపిరిలూదింది.. ఊపిరిపోసింది ఇదే కరీంనగర్ గడ్డ. ఎస్సారార్ కాలేజీలో ఆ నాడు 2లక్షల



పైచీలుకు తెలంగాణ ప్రజలు కదిలివచ్చి.. తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉంది.. తెలంగాణ నినాదం సజీవంగా.. తెలంగాణ రావాలన్న కోరిక బలంగా ఉందని దేశం మొత్తానికి చాటిచెప్పిన సందర్భం సింహగర్జన' అన్నారు. 2001లో ఉద్యమానికి ఊపిరిపోసినా.. 2006లో మళ్లీ పునర్జన్మనిచ్చినా ఇదే కరీంనగర్ గడ్డపై ఆ నాడు 2లక్షల ఓట్ల మెజారిటీతో కేసీఆర్‌ను ఉప ఎన్నికల్లో గెలిపించింది. మళ్లీ దేశానికి బలంగా తెలంగాణ కావాలని చెప్పింది కరీంనగర్ గడ్డ గొప్పతనమే. 2009లో ఆశలు లేవు.. అయిపోయింది టీఆర్ఎస్ పరిస్థితి.. 45 సీట్లలో పోటీ చేస్తే పది సీట్లే గెలిచింది.. అయిపోయింది కేసీఆర్, టీఆర్ఎస్ పని.. తెలంగాణ రాష్ట్రం ఇక రాదు అనే పరిస్థితుల్లో మరోసారి అక్కున చేర్చుకొని గుండెల్లో పెట్టుకొని 2009 నవంబర్ 29న అల్గునూర్‌లో అగ్గి అంటించింది ఇదే కరీంనగర్ గడ్డ అనేమాట మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. కరీంనగర్ నిరాహార దీక్షలో అల్గునూర్‌లో ఆయన అరెస్టు కాగానే తెలంగాణ అంతా అగ్గి అంటుకున్న విషయం మీ అందరికీ తెలుసు. మొన్న జరిగిన ఎన్నిక డిసెంబర్ 3న వచ్చిన ఫలితం.. హతాశయులయ్యే పరిస్థితి కాదు. ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునేంత బాధాకరమైన ఫలితం కాదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా భావోద్వేగంతో ఉంటరు. ఉద్యమ పార్టీగా.. ఉద్యమంలో మొదటి నుంచి ఉన్న తమ్ముళ్లు.. తర్వాత వచ్చిన తమ్ముళ్లకు తెలంగాణతో, కేసీఆర్, పార్టీతో భావోద్వేగపూరిత అనుబంధం ఉంటుంది. కొందరిని చూసిన ప్రజలను మోసం చేసిన నాయకులను చూశాం కానీ.. నాయకులను మోసం చేసిన ప్రజలను చూడలేదు అని కొందరు పోస్టులు పెట్టారు. నేను మిమ్మల్ని చేతులెత్తి వేడుకుంటున్నా.. ఇలాంటి భావోద్వేగపూరిత మాటలు ప్రజలను కించపరిచేలా మాట్లాడడం సరికాదు. ఎందుకంటే అదే ప్రజలు మనకు అండగా నిలబడ్డరు. అదే ప్రజలు తెలంగాణ ఉద్యమంలో ఏం లేని నాడు.. 2001లో కేసీఆర్ బయలుదేరిన నాడు.. మజిల్ పవర్ లేదు.. మనీ పవర్ లేదు. మీడియా పవర్ లేదు. ప్రత్యర్థులకు కొదవ లేదు. ఏం లేనినాడు కూడా కేసీఆర్‌ను ఎత్తిన పెట్టుకున్నది.. గుండెల్లో పెట్టుకున్నది అదే ప్రజలు.. నడిపించింది అదే ప్రజలని మరిచిపోవద్దు.

# జాతీయ బాలికా దినోత్సవం...

## జిల్లా అడిషనల్ కలెక్టర్చే భేటీ బచావో బేటి పడావో పోస్టర్ ఆవిష్కరణ...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



బుధవారం నాడు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం జనగామ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం వికాస్ ఫార్మసీ కాలేజ్ నందు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని "బేటి బచావో బేటి పడావో" నినాదంతో పోస్టర్లు ఆవిష్కరించారు , కార్యక్రమంలో భాగంగా బ్యానర్ పై సంతకాలు చేసి పోస్టర్ ఆవిష్కరించారు, జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు సన్మానించడం జరిగింది. బాలికల చే కల్చరల్ ఆక్టివిటీస్, స్కిట్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ బాలిక విద్యను ప్రోత్సహిస్తూ, పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. సమాజంలో బాల బాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలికలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని వారు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన కొరకు కృషి చేయాలని అధికారులంతా బాలికల అభ్యున్నతకి తోడ్పాటును అందించాలని సూచించారు. బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు సరైన దిశా నిర్దేశం చేస్తూ బావిభారత పౌరులుగా తీర్చిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని కోరారు. ఆడపిల్లలపై ఇంకా కొన్ని చోట్ల జరిగే అఘాయిత్యాలు, భ్రూణ హత్యలు, పిండ నిర్ధారణా పరీక్షలు, పూర్తి స్థాయిలో నిర్మూలించుటకు సమాజంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు ,బాలల అక్రమ రవాణా, భిక్షాటన, అత్యాచారాలు , బ్రూణ హత్యలు, బాల కార్మిక నిర్మూలన, వేధింపులు, అక్రమ దత్తత నిర్మూలించి, బాలికల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ కవిత, శ్రీలత, డీఈవో రాము , డి ఐ ఈ ఓ వినోద్ కుమార్, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గౌసియా బేగం , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సై ఫిలిప్స్ , గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ , సఖి అడ్మినిస్ట్రేటర్ రేణుక , జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది కిషన్, పవిత్ర, ఐసిపిఎస్ సిబ్బంది హేమలత, బాలసదనం, జడ్.పి.హెచ్.ఎస్ , గీతాంజలి పాఠశాల పిల్లలు సిబ్బంది పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

- ఆడపిల్లల్ని ఎదగనిద్దాం ఆడపిల్లల్ని చదవనిద్దాం
- ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి

అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:



అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి పాల్గొని ఆడపిల్లలు సమాజానికి మణిహారం లాంటివారు కనుక ఆడపిల్లల్ని ఎదగనిద్దాం చదవనిద్దాం ఆడపిల్లలు లేని ఇల్లు అమావాస్య చీకటి తో సమానం ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని చైల్డ్ లేబర్ విధానాన్ని చైల్డ్ మ్యారేజ్ వ్యవస్థను నిర్మూలించాలని ఆడపిల్లలు మానసికంగా శారీరకంగా ఎదగాలంటే పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అలాగే యోగా కరాటే రంగాలలో కూడా శిక్షణ పొందాలని మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు అప్రమత్తంగా ఉంటూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వివరిస్తూ పిల్లలకు క్విజ్ కాంటెస్ట్ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమం లో జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ అబ్బాస్ అలీ పి.ఈ.టి ఉపాధ్యాయురాలు అంగన్వాడి టీచర్స్ నారాయణమ్మ శోభ రమాదేవి మనేమ్మ రేణుక మరియు కిషోరా బాలికలు పాల్గొన్నారు.

# అగ్రంపాడ్ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సిపి

వరంగల్, అక్షిత బ్యూరో:





వచ్చే నెల లో జరగబోయే అగ్రంపాడ్ సమ్మక్క –. సారలమ్మ జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పరిశీలించారు. ఈ రోజు ఉదయం అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆలయ అధికారులు, పూజలు ఘన స్వాగతం పలికాగా ఇరువురు అమ్మవార్ల గద్దెల వద్ద పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతర సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు వాహన పార్కింగ్, క్యూ లైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## గుడెప్పాడు క్రాస్ రోడ్డు పరిశీలించిన సిపి

త్వరలో జరగబోయే మేడారం జాతర పురస్కరించుకొని గుడెప్పాడు మీదుగా కొనసాగే వాహనాలు రాకపోకలను ఎలాంటి అంతరాయము కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో పాటు ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్ కు సూచనలు, సలహాలను అందజేశారు.

బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదులు అందజేసే పిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రీసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం తో స్టేషన్ లోని వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్, యం. ఆర్. ఓ జగన్ మోహన్, ఇ. ఓ శేషగిరి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ బూత్ స్థాయి ఏజెంట్

## సమావేశంకు శేరిలింగంపల్లి పార్టీ శ్రేణులు..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం, సమన్వయ పరిచే కార్యక్రమం ఏర్పాటు లో భాగంగా రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి బూత్ నుంచి రేపు 25వ తేదీ మధ్యాహ్నం 2.00గంటలకు ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా పాల్గొనే సమావేశంలో ప్రతిఒక్కరు పాల్గొనాలని ఆయన కార్యాలయంలోఏర్పాటుచేసినపత్రికా సమావేశంలో తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకీ పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక ఎంపీ సీట్లు గెలిపించాలని ఆ బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు గా మన అందరి కృషి తో సాధ్యం అవుతుంది అని అన్నారు.

# మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీలో గల పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..కార్పొరేటర్. ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ లో పలు సమస్యల పరిష్కారం కు, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై పలు శాఖల సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు , కాలని వాసులతో కలసి బుధ వారం రోజున పాదయాత్ర చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్బంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ న్యూ కాలనీలో గల పలు సమస్యల పరిష్కారానికి మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై పలు శాఖల సంబంధిత అధికారులు మరియు స్థానిక నాయకులు , కాలని వాసులతో కలసి పాదయాత్ర చేయడం జరిగినది అని, న్యూ కాలనీలో తలెత్తినటువంటి డ్రైనేజీ సమస్యను అధికారులతో కలసి పరిశీలించడం జరిగినది అని, న్యూ కాలనీ మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, కాలనీలలో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే యూజిడి మరియు సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను త్వరగా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు



తెలియజేయడం జరిగింది, అని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సౌకర్యాలు కలిపిస్తామని మియాపూర్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బి,ఏస్,ఎన్ కిరణ్ యాదవ్,వరలక్ష్మి, లావణ్య ,బీఎస్ఎన్ సాయి యాదవ్,,రాజేష్,తిమ్మ రాజు, వెంకటేష్ గౌడ్,శంకర్, గాల్ రెడ్డి, ప్రవీణ్,రామకృష్ణ , నరేష్, బాలు చౌదరి, శ్రీశైలం మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

వరంగల్, అక్షిత బ్యూరో:




కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో , ఈనెల 26వ తేదీన వరంగల్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీఎం సెంటర్ వరకు జరుగు బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు నగరంలోని గవి చర్ల క్రాస్ జంక్షన్ వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మరియు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు )ల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ ,ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు మాట్లాడారు. దేశ కార్మిక ఉద్యోగ వర్గానికి ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా చేసి పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గ శ్రమను దోచుకోవడానికే పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా మార్చి వేసిందని వారు వాపోయారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ పార్లమెంటు వద్ద కొంతమంది నిరసనకారులు తెలియజేసిన ఆందోళనకు సమాధానం చెప్పలేక వారిపై ఉపా లాంటి నల్ల చట్టాలను ప్రయోగించిందని వారిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ అక్బర్ కృష్ణ హరిబాబు కరుణాకర్ సాంబయ్య లతోపాటు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ పనుల మీద అధికారులచే తన కార్యాలయంలో సమీక్ష

## సమావేశం నిర్వహించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి



బుధవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టవిల్లాస్ దగ్గర నూతనంగా నిర్మించదలచిన స్టామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనుల మీద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాంప్లెక్స్ నుంచి గుర్రంగూడ అటవీప్రాంతం మీదుగా పాపిరెడ్డి కాలనీ కమాన్ వద్ద వరకు స్టామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. పాపిరెడ్డి కాలనీ దిగువ ప్రాంతం నుంచి మునగనూరు వరకు మరొక స్టామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే నిధులు మంజూరు కావడం జరిగింది అని తెలిపారు. కావున యుద్ధప్రాతిపదికన పనులు చేయాలని తెలిపారు. ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే చుట్టుపక్కల కాలనీ వాసులకు ముంపు సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడమే తన లక్ష్యం అని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భా ర స పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఇరిగేషన్ డి.ఈ. పవన్, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లో ప్రతి ఒక్క డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలి







కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ ఆర్టీసీ డిపోలో బుధవారం డ్రైవర్స్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు పాల్గొని మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా నియమాలు పాటించాలన్నారు 25 సంవత్సరాలు డ్రైవర్ వృత్తిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎంపికైన బస్సు డ్రైవరు సైదులు ను శాలువా బుకేతో ఘనంగా సత్కరించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో మరొక ముఖ్య అతిథి ఎస్ఎస్ రావు మాట్లాడుతూ ఏకాగ్రతతో బస్సు నడపడం వలన ఎలాంటి ప్రమాదాలు జరగవని ప్యాసింజర్లతో అనుకూలంగా నడుచుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో డిఎం శ్రీహర్ష అసిస్టెంట్ మేనేజర్ బి సైదులు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రెడ్యా డ్రైవింగ్ ఇన్స్ ట్రక్టర్ జిఎం రావు కోదాడ డిపో డ్రైవర్లు కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ క్రీడాకారిణిగా బొంగు నందిని"

వరంగల్, అక్షిత బ్యూరో:

మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గొర్రెకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న జాతీయ క్రీడాకారిణి బొంగు.నందిని ని వరంగల్ జిల్లా ఉత్తమ క్రీడా కారిణిగా ఎంపికచేసినట్లు జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి బి.శారద,జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి ,జిల్లా యువజన క్రీడా అధికారి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి బి.నందిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.జ్యోతిర్మయి, పి.ఇ.టి.జె.రఘువీర్ ఉపాధ్యాయులు అభినందించారు.



# బాలిక సాధికారత దినోత్సవం లో పాల్గొన్న జడ్పీటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:





మంచాల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన బాలిక సాధికారిక దినోత్సవం లో ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించిన మంచాల మండల జడ్పీటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులు స్త్రీ విద్య, ఆరోగ్యం, పోషకాహారం బలవంతపు వివాహాలపై అవగాహన పెంచడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. బాలికలను ప్రోత్సహిస్తే చాలా అద్భుతమైన విజయాలు సాధిస్తారని అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆటపాటలు, క్రీడలు, కళలు ఇలా ఏ రంగంలో ప్రవేశించిన విజయాలు సాధిస్తారు కాబట్టి బాలికల భవిష్యత్తుకి భరోసానిస్తూ ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి అన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా బాలికల పట్ల జరిగే అన్యాయం జరుగుతూనే ఉందని రాబోయే రోజుల్లో దేశంలో బాలికలకు కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడమే జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. సావిత్రిబాయి పూలే లాంటి వ్యక్తులు చేసిన కృషి మరువలేనిదని బాలికల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రదర్శించిన డాన్స్ ప్రోగ్రాం, నాటకాలు చాలా అద్భుతమని పొగిడారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన పాఠశాల యజమాన్యం, టీచర్సనీ అభినందించారు. పాఠశాలలో జరిగిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిరెడ్డి జగన్ రెడ్డి, గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం ఝాన్సీ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సుగంధ, పంచాయతీ సెక్రెటరీ రాజ్ కుమార్, టీచర్లు లలిత, హాస్టల్ వార్డెన్ సరిత ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జడ్పీటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను బుధవారం రోజు ఆవిష్కరించిన మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి. అనంతరం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ ప్రెసిడెంట్ బాలు నాయక్, వైస్ ప్రెసిడెంట్ జహీర్ ఖాన్, అజ్మత్ ఖాన్, రవీందర్ గౌడ్, సలీం ఖాన్ మరియు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్లు సుగంధ, ఝాన్సీ, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# పిఎస్ అమలుతోనే పరిష్కారం



జిపిఎస్ చట్టంలోని అంశాలను పరిశీలిస్తే దీని పేరు మాత్రమే గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం తప్ప ఇందులో ఉద్యోగులకు వచ్చే పెన్షన్‌కు మాత్రం ఎటువంటి గ్యారంటీ లేదన్నది అవగతమవుతుంది. పెన్షన్ ఎక్కడ నుంచి, ఎంత, ఎప్పుడు, ఎలా వస్తుందో కూడా తెలియని గందరగోళాన్ని ఈ జిపిఎస్ చట్టం సృష్టించింది.వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని అధికారంలోకి రాకముందు హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి గద్దెనెక్కి అయిదేళ్ళవుతున్నా నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదు. పైగా వైసిపి ప్రభుత్వం జిపిఎస్ (గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం) పేరుతో చట్టాన్ని తెచ్చింది. అయితే ఉద్యోగులు, ఉపాధ్యాయులలో మాత్రం ఓపిఎస్‌ను పునరుద్ధరించాలనే డిమాండ్ అలాగే ఉంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఓపిఎస్, సిపిఎస్ ఇక ముగిసిన అధ్యాయాలని, మిగిలింది జిపిఎస్ మాత్రమేనని చెప్పేశారు. కింది స్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిపిఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని, ఓపిఎస్ అమలు మాత్రమే సరైన పరిష్కారమని అనేక సందర్భాల్లో స్పష్టం చేస్తూనే ఉన్నారు. నేటికీ వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మొండిగా తన నిర్ణయంతో ముందుకు పోవడమే కాక, ఉద్యోగుల వ్యతిరేకతను నిర్బంధంతో అణచివేయాలని చూస్తోంది. ఇటువంటి వైఖరి సమస్యను పరిష్కరించదు సరికదా మరింత జఠిలం చేస్తుంది.ఈ నేపథ్యంలో చట్టంలో పేర్కొన్న అంశాలను, వాటి మధ్య ఉండే వైరుధ్యాలను పరిశీలించాలి. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నట్లు సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తీసుకొచ్చామన్నది కూడా సరైనది కాదు. ఎందువల్లనంటే చట్టంలో పేర్కొన్నట్లు సిపిఎస్ ను అలాగే ఉంచి, దానికి జగన్ ప్రభుత్వం జిపిఎస్ (గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం) పేరుతో ఒక చట్టాన్ని చేసింది. రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంత వ్యతిరేకిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని బేఖాతరు చేస్తూ ఈ చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం లోని సెక్షన్ 5(4) ప్రకారం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంలోని సిపిఎస్ కు చెల్లిస్తున్న ఉద్యోగుల వాటాలో ఏ మాత్రం మార్పు ఉండదని పేర్కొన్నారు. సెక్షన్ 6(2) ప్రకారం జిపిఎస్ లో పెన్షన్ అంటే సిపిఎస్ ద్వారా వచ్చే పెన్షన్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే టాప్ అని పేర్కొన్నారు. సిపిఎస్ ద్వారా వచ్చే పెన్షన్ సొమ్ము ఎంతో తేలిన తర్వాత దానికీ, ఉద్యోగి ఆఖరి జీతంలో 50 శాతానికి మధ్య ఉండే వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ టాప్ అమౌంట్ ద్వారా భర్తీ చేస్తుంది. దీనినిబట్టి స్పష్టంగా తెలుస్తున్నది ఏమిటంటే సిపిఎస్ యథాతథంగా అలాగే కొనసాగి, దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం టాప్ అప్ ద్వారా అదనపు సొమ్ము చెల్లిస్తుంది! ఇదీ, మొత్తంగా జిపిఎస్ సారాంశం. ఇక్కడ ఒక విషయాన్ని తప్పకుండా గమనించాలి. రాష్ట్ర ప్రభుత్వం టాప్‌అప్ ద్వారా అదనంగా చెల్లించే గ్యారెంటీడ్ పెన్షన్లో పెన్షన్ భాగానికి కావలసిన నిధులు ఎక్కడి నుంచి వస్తాయనేది జిపిఎస్ చట్టంలో ఎక్కడా పేర్కొనలేదు. కానీ అంతర్భాగంగా ఉన్న ఫైనాన్షియల్ మెమొరాండంలో 2010 నాటికల్లా రూ.2500 కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందని మాత్రం పేర్కొన్నారు. ఈ లెక్కలు ఎంతవరకు సరైనవి, ఏ రకంగా ఈ అంచనాకు వచ్చారు? అనేది చెప్పగలిగే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం కూడా లేదు. ఇక్కడే పేర్కొన్న మరో అంశం ఏమిటంటే ఆర్థిక భారం మార్కెట్లో వస్తున్న మార్పులు, సిపిఎస్ లోని కార్పస్ ఫండ్ మీద వచ్చే ఆదాయం, ఉద్యోగుల జీతాల పెరుగుదల, ఉద్యోగుల రిటైర్మెంట్లు వంటి అనేక అంశాల మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.అస్థిరమైన ఇన్ని అంశాల మీద ఆధారపడే ఆర్థిక భారాన్ని ముందే ఎలా అంచనా వేశారో పేర్కొనకపోవడం, ఆ నిధులను ఎలా సమకూరుస్తారో తెలపకపోవడం, ఈ చట్టంలో పెద్ద వైరుధ్యమే. జిపిఎస్ కు టాప్‌అప్ పెన్షన్ అమౌంట్ ఎలా, ఎంత అనేవి నిర్ణయించడానికి వేరే నిబంధనలు రూపొందిస్తామని పేర్కొన్నారు. ఉద్యోగి రిటైర్మెంట్ సమయంలో అప్పటి సిపిఎస్ నిధులను యాన్యుటీల నిమిత్తం ఎక్కడ, ఎలా పెట్టుబడి పెట్టాలో కూడా ప్రభుత్వం రూపొందించే నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సెక్షన్ 6(1)లో పేర్కొన్నారు. అసలు షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడమే నష్టం అనుకుంటే, తాను చెప్పిన దగ్గరే పెట్టాలనడం ఇంకా అన్యాయం. అలాగే సెక్షన్ 6(4) ప్రకారం రిటైర్మెంట్ సందర్భంగా సిపిఎస్ ఫండ్ నుంచి ఏదైనా మొత్తాన్ని ఉద్యోగి ఉపసంహరించుకుంటే ఆ మేరకు గ్యారంటీ పెన్షన్ కూడా తగ్గుతుందని, దానికి తగ్గట్టుగా నిబంధనలు రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనర్థమేమిటంటే-అవకాశం ఉన్నా, ఉద్యోగి తనకు కావలసిన మొత్తాన్ని తీసుకోకూడదన్నమాట. సెక్షన్ 6(5) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడైనా టాప్‌అప్ మొత్తంగా కానీ, కొంత భాగం కానీ ఉపసంహరించుకునే అవకాశం ఉంటుందని కూడా పేర్కొన్నారు. ఇటువంటి ఎన్నో షరతులు, నిబంధనలతో కూడుకున్న ఇది ఏ రకంగానూ ఓపిఎస్ కు ప్రత్యామ్నాయం కాదు అనేది స్పష్టం. ఈ జిపిఎస్ వల్ల ఉద్యోగులకు ఏమీ ప్రయోజనం లేకపోవడం అన్నది ఒక అంశం కాగా, దీనికి కేంద్రం చట్టబద్ధత ఏమైనా ఉందా అన్నది రెండో అంశం. రాష్ట్రంలో నేడు అమలులో ఉన్న సిపిఎస్ కేంద్ర ప్రభుత్వం 2004లో రూపొందించిన ఎన్‌పిఎస్ లో అంతర్భాగం. ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు ఒకటి 2004 నుంచి మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ స్కీంలో చేరుతున్నట్లుగా పిఎఫ్‌ఆర్‌డిఏ చట్టం సెక్షన్ 2(4)కు అనుగుణంగా నిర్ణయించింది. దీని అర్థం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చేసిన చట్టానికి లోబడి ఇప్పుడు మన రాష్ట్రంలో సిపిఎస్ అమల్లో ఉంది. కానీ నేడు ఆ సిపిఎస్ ను అలాగే ఉంచుతూ జిపిఎస్ అమలు చేస్తానంటోంది రాష్ట్ర ప్రభుత్వం. దీనికి కేంద్రంతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేసిందా అన్నది ప్రశ్న. జిపిఎస్ చట్టంలోని అంశాలను పరిశీలిస్తే దీని పేరు మాత్రమే గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం తప్ప ఇందులో ఉద్యోగులకు వచ్చే పెన్షన్‌కు మాత్రం ఎటువంటి గ్యారంటీ లేదన్నది అవగతమవుతుంది. పెన్షన్ ఎక్కడ నుంచి, ఎంత, ఎప్పుడు, ఎలా వస్తుందో కూడా తెలియని గందరగోళాన్ని ఈ జిపిఎస్ చట్టం సృష్టించింది.

# హైదరాబాద్‌లో ఏసీఈ ఫోరెన్సిక్ సెంటర్

## జూమ్ టెక్నాలజీతో కలిసి ఏర్పాటుకు ముందుకొచ్చిన రష్యా సంస్థ

హైదరాబాద్,

రాష్ట్రంలో మరో అంతర్జాతీయ సంస్థ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. రష్యాకు చెందిన డిజిటల్ ఫోరెన్సిక్, డాటా రికవరీలో దిగ్గజ సంస్థయైన ఏసీఈ ల్యాబ్..జూమ్ టెక్నాలజీస్‌తో కలిసి హైదరాబాద్‌లో ఫోరెన్సిక్ సెంటర్, తయారీ హబ్‌ను ఏర్పాటు చేయబోతున్నది. ఇందుకు సంబంధించి మంగళవారం సచివాలయంలో ఏసీఈ ల్యాబ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) మ్యాక్స్ పుతివ్ సేవ్, జూమ్ టెక్నాలజీస్ సీవోవోతోపాటు ఆయా సంస్థల ప్రతినిధులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాము ఏర్పాటుచేయబోతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రతిపాదనలపై మంత్రికి వివరించారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించి 129 దేశాలకు చెందిన ఆయా దర్యాప్తు సంస్థలతో కలిసి పనిచేసిన



అనుభవం తమకు ఉందని, డాటా లాస్, డిజిటల్ ఇన్వెస్టిగేషన్ సవాళ్లను అధిగమించడానికి భారతీయ వ్యాపారాలు, బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, దర్యాప్తు సంస్థలకు తాము సహకరిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ఫోరెన్సిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన ఏసీఈ సంస్థను మంత్రి అభినందించారు. మరోవైపు, మంత్రి శ్రీధర్ బాబుతో టిబిటన్ పార్లమెంట్ ఇన్ ఎక్సైల్ ప్రతినిధులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# దిగుమతి భారం వద్దు

## బడ్జెట్‌లో సుంకాల్ని తగ్గించాలి బంగారం, కట్-పాలిష్డ్ వజ్రాలపై జీజేఈసీ డిమాండ్

ముంబై/న్యూఢిల్లీ,

**వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను కేంద్ర ప్రభుత్వం నూతన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండటంతో ఆయా రంగాల నుంచి డిమాండ్లు, విజ్ఞప్తులు, ప్రతిపాదనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే రత్నాలు-ఆభరణాల ఎగుమతి, ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) బంగారం, కట్ చేసిన-సానబెట్టిన వజ్రాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించాలని కోరుతున్నది. బంగారం, వజ్రాలు, వెండి, రంగు రాళ్ల వంటి ముడి సరకుల దిగుమతులపైనే భారతీయ రత్నాలు, ఆభరణాల పరిశ్రమ ఆధారపడి ఉన్నదని, కాబట్టి అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ రంగం నిలదొక్కుకోవాలంటే సుంకాల భారం తగ్గాల్సిన అవసరం ఉందంటున్నది. ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రకటించనున్నారు.**

### 11 శాతం తగ్గాలి

ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకున్న విలువైన లోహాలపై ప్రస్తుతం 15 శాతం సుంకం పడుతున్నది. దాన్ని 4 శాతానికి దించాలని జీజేఈపీసీ విజ్ఞప్తి చేస్తున్నది. అలాగే కట్-పాలిష్డ్ డైమండ్స్‌పై కూడా 5 శాతం నుంచి 2.5 శాతానికి కస్టమ్స్ సుంకాన్ని తగ్గించాలని కోరుతున్నది. అధిక సుంకం వల్ల దేశీయ ఎగుమతులు తగ్గిపోతున్నాయని, ఉద్యోగ-ఉపాధి కల్పన కూడా పడిపోతున్నదని అవి పెరగాలంటే సుంకాల భారం దిగాలని చెప్తున్నది.ముఖ్యంగా చైనా, థాయిలాండ్ వంటి దేశాల నుంచి గ్లోబల్ మార్కెట్‌లో నెలకొంటున్న పోటీలో నిలబడాలంటే సుంకాల తగ్గింపు ప్రధానమని జీజేఈపీసీ పేర్కొంటున్నది. కాగా, కునారిల్లుతున్న దేశీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా డైమండ్ ఎగుమతిదారులకు తిరిగి వెలుగుల్నిచ్చేలా డైమండ్ ఇంప్రెస్ట్ లైసెన్స్‌ను మళ్లీ తీసుకురావాలని కూడా ఈ సందర్భంగా కేంద్రానికి జీజేఈపీసీ సూచిస్తున్నది. అలాగే ఎన్నో ఏండ్లుగా డిమాండ్ చేస్తున్న స్పెషల్ నోటిఫైడ్ జోన్లలో ముడి వజ్రాల అమ్మకం ప్రతిపాదననూ అమల్లోకి తేవాలంటున్నది. భారత్-యూఏఈ సీఈపీఏ నుంచి ప్రయోజనాలను పెంచాలని, 'రేట్స్ అండ్ ట్యాక్సెస్ రిఫండ్' వంటి విధానాన్ని ఆచరణలో పెట్టాలని జీజేఈపీసీ చైర్మన్ విపుల్ షా కోరుతున్నారు.

### పేపర్‌పై పెంచాలి..

విదేశాల నుంచి దేశంలోకి దిగుమతి అవుతున్న పేపర్ ఉత్పత్తులపై సుంకాన్ని 25 శాతానికి పెంచాలని భారతీయ పేపర్, పేపర్‌బోర్డ్ తయారీదారులు డిమాండ్ చేస్తున్నారు. దిగుమతి సుంకాలు తక్కువగా ఉండటం వల్ల దేశంలోకి ఆయా దేశాల నుంచి నాసిరకం ఉత్పత్తులు వస్తున్నాయని ఇండియన్ పేపర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఎంఏ) ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఈ క్రమంలోనే రాబోయే బడ్జెట్‌లో ప్రస్తుతం 10 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 25 శాతానికి పెంచాలని కోరుతున్నది. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో పేపర్, పేపర్‌బోర్డ్ దిగుమతులు 43 శాతం పెరిగాయని, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇదే సమయంలో 25 శాతం వృద్ధే ఉన్నట్టు ఐపీఎంఏ అధ్యక్షుడు పవన్ అగర్వాల్ గుర్తుచేస్తున్నారు. కాబట్టి దిగుమతి సుంకాలు పెరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే దేశీయ పరిశ్రమ నిలబడుతుందని అంటున్నారు.

### స్మార్ట్‌ఫోన్ విడిభాగాలపై..

దేశీయంగా స్మార్ట్‌ఫోన్ల తయారీలో వినియోగిస్తున్న విదేశీ విడిభాగాలపై రాబోయే బడ్జెట్‌లో దిగుమతి సుంకాన్ని తగ్గించవద్దంటూ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్‌ఐ) కోరుతున్నది. ప్రస్తుతం అమల్లో ఉన్న సుంకాలు సరైన విధంగానే ఉన్నాయని, ఈ సమయంలో సుంకాల తగ్గింపు.. స్థానిక తయారీదారులకు ఇబ్బందికరంగా మారుతుందని వివరిస్తున్నది. ఈ మేరకు సోమవారం ఓ నివేదికను జీటీఆర్‌ఐ విడుదల చేసింది. వేగంగా విస్తరిస్తున్న భారతీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో పరిశ్రమ వృద్ధి, దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలని హితవు పలికింది.'ప్రస్తుతం భారత్‌లో తయారవుతున్న స్మార్ట్‌ఫోన్ల కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఆయా ఎలక్ట్రానిక్ విడిభాగాలపై 7.5 శాతం నుంచి 10 శాతం వరకు సుంకాలు పడుతున్నాయి. వీటిని ఇలాగే కొనసాగించాలి. తగ్గిస్తే దేశీయ తయారీదారుల వ్యాపారం దెబ్బ తింటుంది' అని జీటీఆర్‌ఐ తమ రిపోర్టులో పేర్కొన్నది. అయితే ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ).. మొబైల్ ఫోన్ విడిభాగాలపై దిగుమతి సుంకాలను తగ్గిస్తే దేశీయంగా స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తి 28 శాతం పెరిగి 82 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంటున్నది. స్వదేశీ తయారీకి, ఎగుమతులకూ ఉత్సాహాన్నిస్తుందని చెప్తున్నది.



# రెనో నుంచి ఈవీ మాడల్!

## 300 కిలోమీటర్ల స్థాయిలో విడుదల చేయనున్న సంస్థ

హైదరాబాద్,

ఫ్రెంచ్‌నకు చెందిన ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన రెనో..దేశీయ మార్కెట్లో మరింత పట్టు సాధించడానికి ప్రయత్నాలను వేగవంతం చేసింది. ఇప్పటికే మూడు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న సంస్థ..వచ్చే మూడేండ్లకాలంలో ఐదు సరికొత్త మాడళ్లను పరిచయం చేయనున్నట్లు ప్రకటించింది. వీటిలో ఒక్క ఎలక్ట్రిక్ వాహనంతోపాటు మూడు ఎస్‌యూవీలు, సీఎన్‌జీలు ఉన్నాయని రెనో ఇండియా ఎండీ, సీఈవో వెంకట్రామ్ మామిళ్లపల్లి తెలిపారు.సింగిల్ చార్జింగ్‌తో 300 కిలోమీటర్ల స్థాయిలో ప్రయాణించే ఈవీ మాడల్ ఎప్పటిలోగా విడుదల చేసేదానిపై ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. దీని ధర రూ.12 లక్షలకు పైగా ఉంటుందని సూచనప్రాయంగా వెల్లడించారు. దేశవ్యాప్తంగా బ్యాటరీ చార్జింగ్ సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

### ఈ ఏడాది 20 శాతం వృద్ధి

ప్రస్తుత సంవత్సరంలో 20 శాతం వృద్ధి అంచనావేస్తున్నట్లు చెప్పారు. 2023లో దేశీయంగా 49 వేల వాహనాలను విక్రయించినట్లు, ఈ ఏడాది ఈ సంఖ్య 20 శాతం వృద్ధితో 60 వేలకు చేరుకునే అవకాశం ఉన్నదన్నారు. వీటిలో క్విడ్, కైగర్, ట్రైబర్ అత్యున్నత ఫీచర్స్‌తో రూపొందించినట్లు, ముఖ్యం గా భద్రతకు పెద్దపీట వేసినప్పటికీ ఎలాంటి అదనపు చార్జీలు విధించడం లేదని చెప్పారు. ప్రస్తుతం సంస్థ 1.8 శాతం మార్కె ట్ వాటా కలిగివున్నది. మరోవైపు, దేశవ్యాప్తంగా చిన్న స్థాయి కార్లకు డిమాండ్ అంతకంతకు పడిపోతున్నదని, ఈ సమయంలోనే రూ.10 లక్షల కంటే అధిక ధర కలిగిన మధ్యస్థాయి ఎస్‌యూవీలకు డిమాండ్ అధికంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం సంస్థకు దేశవ్యాప్తంగా 430 అవుట్‌లెట్లు ఉండగా, వీటిలో తెలంగాణలో 20 అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది.

మూడు ఈవీలను తీసుకోస్తాం

### హీరో మోటోకార్ప్ సీఈవో నిరంజన్ గుప్తా

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హీరో మోటోకార్ప్..ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ)పై ప్రత్యేక దృష్టి సారించింది. వచ్చే ఏడాదిలో దేశీయ మార్కెట్లోకి మూడు సరికొత్త ఎలక్ట్రిక్ ద్వి చక్ర వాహనాలను విడుదల చేయనున్నట్లు కంపెనీ సీఈవో నిరంజన్ గుప్తా తెలిపారు. దేశీయ మార్కెట్లోకి మార్విక్ 440 బైకును విడుదల చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..కంపెనీ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్లాంట్ సామర్థ్యాన్ని నెలకు 10 వేల యూనిట్లకు పెంచుకుంటున్నట్లు ఆయన చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మధ్యస్థాయి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. మరోవైపు, అమెరికాకు చెందిన జీరో మోటర్‌సైకిల్‌తో కలిసి బైకు విడుదల మరింత ఆలస్యంకావచ్చునని, దేశీయంగా ప్రీమియం బైకులకు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతున్నదని వ్యాఖ్యానించారు.

### మరో 100 నగరాలకు విడా స్కూటర్లు..

ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని విడా స్కూటర్లను మరో 100 నగరాలకు విస్తరించనున్నట్లు ఆయన ప్రకటించారు. గడిచిన వారంలో మొత్తంగా 100 నగరాల్లో ఈ స్కూటర్లు లభిస్తున్నాయని, వచ్చే ఏడాది చివరినాటికి వీటిని మరో వంద నగరాల్లో విక్రయించాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఎక్స్‌క్లూజివ్ చిన్న స్టోర్లను సైతం ఏర్పాటు చేసే అవకాశాలను సైతం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలి

యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని యంసీపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ గారు అన్నారు. బుధవారం ఓంకార్ భవన్, బాగ్ లింగంపల్లి, హైదరాబాదులో జరిగిన యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం మత పరమైన రాజకీయాలకు పూనుకుందన్నారు. గత పది సంవత్సరాలుగా కార్పొరేట్, పెట్టుబడి దారి ఆర్థిక విధానాలతో పాటు మతోన్మాద విధానాలతో పాలన చేస్తూ దేశ ప్రజలపై ఆర్థిక భారాలను వేస్తూ మూఢ విశ్వాసాలతో ప్రజలను మానసిక వికలాంగులను చేస్తుందని ఆరోపించారు. మతాన్ని వ్యక్తిగత విశ్వాసం నుండి మతం అంటే రాజకీయమనే స్థాయికి బిజెపి ఎదిగిందని, ఇది భారత ప్రజాస్వామ్యానికి,లౌకిక విధానానికి ప్రమాదమని ఆరోపించారు.మతం పేరుతో బి జె పి ని, లౌకికత్వం పేరుతో కాంగ్రెస్ ను అలాగే వీటిని బలపర్చిన పెట్టుబడి దారి, బూర్జువా పార్టీలను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాపితగా తాజా రాజకీయ పరిణామలపై అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తన విధి విధానాలను చర్చించేందుకు ఫిబ్రవరి 2 నుండి 5 వరకు తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారిలో యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సమావేశాలు జరుపుతున్నామని తెలిపారు. అనంతరం యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంఘాల బలలోపితం చేయాలని, రాష్ట్రంలో వామపక్ష ఐక్యత, సామాజిక న్యాయ సాధన కోసం సమావేశం తగిన నిర్ణయాలను చేసిందన్నారు. మతోన్మాద, పాసిస్టు విధానాలపై జనవరి 30న రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేయాలని, ఫీబ్రవరి 14న అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతిని రాష్ట్రా వ్యాపితంగా జరుపాలని అలాగే ఉమ్మడి కార్మిక సంఘాల, యస్కెయం ల ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ కార్యక్రమానికి యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతు నిర్ణయించినట్లు తెలిపారు. జబ్బర్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, వస్కుల మట్టయ్య, గోనే కుమారస్వామి, పెద్దరపు రమేష్, ఏ.హంసారెడ్డి, మంద రవి, వి.తుకారాంనాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.భాగ్యమ్మ, వి.సైదక్క, ఏ.పుష్ప, వి.రాగసుధా, మాస్ సావిత్రి, మైదంశెట్టి రమేష్, టీ.అనిల్ కుమార్, నర్రా ప్రతాప్, కుసుంభ బాపురావు, గుండెబోయిన చంద్రయ్య, పల్లె మురళి, పోతుగంటి కాశీ, కంచె వెంకన్న పాల్గొన్నారు.

# మెహిదీపట్టణం స్కై వాక్‌కు రోణ భూములు

## కేంద్ర రక్షణశ్రూఖ ఆమోదం

**హైదరాబాద్,**

:తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఒక గుడ్ న్యూస్ చెప్పింది. మెహదీపట్నంలో స్కై వాక్ నిర్మాణానికి గాను భూకేటాయింపునకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మెహదీపట్నంలో రక్షణ శాఖకు చెందిన 3,380 చదరపు గజాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర అప్పగించనుంది. అయితే.. ఇక్కడే కేంద్రం ఒక కండీషన్ పెట్టింది. ఆ భూములు ఇచ్చినందుకు గాను రక్షణ శాఖకు రూ.15.15 కోట్ల మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి షరతు విధించింది. అలాగే.. కొంత స్థలానికి పదేళ్ల లైసెన్స్ రుసుం చెల్లించాలని పేర్కొంది. నాలుగు వారాల్లోనే ఈ భూముల్ని అప్పగించేలా కేంద్ర రక్షణ శాఖ అంగీకారం తెలిపింది. ఇదిలావుండగా.. మెహదీపట్నంలో రోడ్డు దాటేందుకు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండటంతో, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రాంతంలో స్కైవాక్ నిర్మించాలని నిర్ణయించింది. ఐదేళ్ల క్రితం హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఈ స్కైవాక్‌ని ప్రతిపాదించగా.. మూడేళ్ల క్రితం రూ.34.28 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. అయితే.. తమ భూముల్లో పనులు చేస్తున్నారని రక్షణ శాఖ అడ్డుకోవడంతో, ఈ స్కైవాక్ పనులు ఆగిపోయాయి. ఈ పనుల్ని పునఃప్రారంభించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది కానీ, ఎందుకో ముందుకు సాగలేదు. ఇప్పుడు రక్షణ శాఖ భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలపడంతో, ఈ పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి.

# ఎంపి రింజిత్ రెడ్డిపై కేసు నమోదు

## మాజీ ఎంపి కొండా ఫిర్యాదుతో పోలీసుల చర్య

**హైదరాబాద్,**

చేవెళ్ల పంచాయతీ ఏకంగా పోలీస్ స్టేషన్ మెట్లెక్కింది. తనను ఫోనులో దుర్భాషలాడిన ఎంపి రంజిత్ రెడ్డిపై మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. సర్పంచులుతో ఎందుకు మాట్లాడుతున్నావంటూ రంజిత్ రెడ్డి తనతో అసభ్యంగా మాట్లాడారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఈ నెల 20న బంజారాహిల్స్ పోలీసులకు కొండా ఫిర్యాదు చేశారు. ఎంపీ రంజిత్‌రెడ్డి ఫోన్‌లో తనను దూషించాడని, బెదిరింపులకు కూడా పాల్పడ్డారని కొండా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు సమయంలో తనను బెదిరించిన వ్యక్తి ఎవరనేది విశ్వేశ్వర్ రెడ్డి మీడియాకు వెల్లడించలేదు. పోలీసులకు ఆయన పేరు చెప్పినట్టు వివరించారు. సంస్కారంలేని వ్యక్తి చేసిన వ్యాఖ్యలపై తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందన్నారు. అతని పేరు చెప్పడానికి కూడా తన మనసు అంగీకరించడం లేదని చెప్పుకొచ్చారు. అలాంటి వ్యక్తులను తాను పట్టించుకోనని.. కానీ పార్టీ పెద్దల సూచన మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు కొండా తెలిపారు. తన మనుషులను ఎలా కలుస్తారని కొండాకు ఫోన్ చేసి ఎంపీ రంజిత్ ప్రశ్నించారు. దీంతో.. దమ్ము ధైర్యం ఉంటే తన వాళ్లను తీసుకువెళ్లు అని కొండా దీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలోనే.. ఇద్దరి మధ్య మాట మాట పెరిగి.. బండ బూతుల దాకా వెళ్లింది. ఇక ఇదే విషయమై పోలీసులకు కొండా ఫిర్యాదు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను పోలీసులకు అందించారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ జరిపి, కోర్టు అనుమతి తీసుకొని ఎంపీ రంజిత్ రెడ్డిపై కేసు నమోదు చేశారు.

# ఆర్టీఐ ఆక్టివిస్ట్ అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి

**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లో బుధవారం రోజు (ఆర్టీఐ ఆక్టివిస్ట్ అసోసియేషన్) సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులైన గద్దల ముత్తు ఆదేశాను సారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కార్యకర్తల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ బరిగెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి సమాచార హక్కు కార్యకర్తల సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 38/2022 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కార్యకర్తల అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం2005 చట్టం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరమైనదన్నారు. భారతదేశంలోని ప్రతి ఒక్క పౌరులు ప్రభుత్వ సంస్థలు కార్యాలయాల్లో కానీ ప్రైవేటు సంస్థలు కార్యాలయాల్లో కానీ సరైన సమయంలో విధులు నిర్వహించాల్సిన అధికారులు విధులు నిర్వహించకపోయిన గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ రూపాలలో గ్రామాల అభివృద్ధికి వచ్చిన నిధులు వాటి ఖర్చు చేసిన విధానం మిగిలిన రూపాయలు, వాటిని దేనికి ఖర్చు చేయబోతున్నారు మొదలైన వివిధ రకాల విషయాలు ఈ సమాచార హక్కు చట్టం కింద తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు ఎవరైనా సరే ఏదైనా సమాచార హక్కు చట్టం కింద అడిగి తెలుసుకోవచ్చు అని కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన అవినీతిని వెలికితీసి అట్టి ప్రభుత్వ అధికారుల నుంచి కాజేసిన ప్రజా ధనాన్ని రికవరీ చేయవచ్చు అని ఎవరికైనా సమాచారం కావాలంటే గ్రామ స్థాయిలో తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ జత చేసి సమాచారం కోరవచ్చు అని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఎంతటి సమాచారం అయిన సరే పూర్తి ఉచితంగా తీసుకోవచ్చు అని, తెల్ల రేషన్ కార్డు లేనివారు మండల స్థాయిలో అయితే ఐదు రూపాయల కోర్టు ఫీ స్టాంప్, డివిజన్, జిల్లా, రాష్ట్ర పరిధిలో సమాచారం కావాలంటే పది రూపాయల కోర్టు ఫీ స్టాంప్ పెట్టిన కావాల్సిన సమాచారం కోరవచ్చు అని సూర్యాపేట జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం అని నేడూ ప్రతి ఒక్కరూ మీమీ గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటి ఖర్చు చేసిన విధానం, మిగిలిన రూపాయలు మొదలైన ఇంకా ఎన్నెన్నో అంశాల గురించి తెల్సుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సమాచార హక్కు చట్టం 2005 ను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్క ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ సంస్థల అధికారులు పిఐఓలు సమాచార హక్కు చట్టం సభ్యులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులైన కందుకూరి యాదగిరి ,టి ఎస్ జే ఏ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గట్టిగుండ్ల రాము, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొరివి సతీష్ యాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగబాబు, తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మరియు ఆర్టీఐ ఆక్టివిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు

## బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులను ఆదేశించారు. బుధవారంమిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలోని మిషన్ భగీరథ ప్లాంట్ ను ఎమ్మెల్యే బిఎల్అర్, నల్గొండ అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం లో తాగునీటి సమస్య ప్రతి గ్రామంలో ఉందనీ, వచ్చే వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో అందరికీ తాగునీరు అందే విధంగా చూడాలని అధికారులను కోరారు. తొలుత మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పూల బొకే సమర్పించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వంశి క్రిష్ణ, పాపారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంపత్ కుమార్, ఎండి.అన్వర్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్రావు, అధికారులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసి దోసపాటి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



టిపిసిసి అధ్యక్షులుగా నిర్విరామంగా కష్టించి అధికారంలోకి వచ్చి పట్టు వదలకుండ శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు, మిర్యాలగూడ మాజీ జడ్పిటిసి దోసపాటి శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపినట్టు చెప్పారు. బుధవారం అయనను హైదరాబాద్ లో కలిసి కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటలు, ఆటల రూపేణా సేవల%శీ%దించిన కళాకారులకు సుముచిత స్థానం కల్పించాలని కోరామ్మన్నారు. సిఎం సానుకూలంగా స్పందించారని న్యాయం చేస్తామని తెలిపారు.

# గీతా కార్మికునికి తీవ్ర గాయాలు...

**రెండు చేతులు విరుగగా, నడుముకు బలమైన గాయాలు...**

**పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట మల్లయ్య గౌడ్...!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన నర్మెట బాలకిషన్ గౌడ్, కల్లుగీత కార్మికుడు రోజువారీ వృత్తిలో భాగంగా బుధవారం రోజున మధ్యాహ్నం 4. గంటల కు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాల్ జారీ కింద పడ్డాడు రెండు చేతులు విరిగినవి నడుము కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి కల్లుగీత కార్మికులు కుటుంబ సభ్యుల సహాయంతో జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ కు పంపించారు, విషయం విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్, హాస్పిటల్ కు చేరుకొని వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నాడు. రెండు చేతులు విరిగినయి నడుముకు దెబ్బలు తగిలినయని వీరిని హనుమకొండ ఎం జీ ఎం కు లేదా హైదరాబాద్ కన్నా తీసుకువెళ్లాలని డాక్టర్లు సూచించారు, నర్మెట్ట కిషన్, వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం నర్మెట బాలకిషన్, మెరుగైన వైద్యం అందించాలని కోరుచున్నాము. అలాగే రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతున్నాయి, ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని వారి కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షలు రూపాయలు ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీ కేఎస్ జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య గౌడ్, బొమ్మెన రాజయ్య గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షులు యాదండ్ల పరంధామ గౌడ్ , కార్యదర్శి పోతుగంటి కృష్ణమూర్తి గౌడ్ , టిసిఎస్ అధ్యక్షులు నాసగోని దయాకర్, నాయకులు నర్మెట ఆంజనేయులు, కొన్ని వెంకటేష్ గౌడ్ , నర్మట చంద్రమౌళిగౌడ్, బైరగోని వెంకటేష్ గౌడ్,నర్మెట గౌరమ్మ, మౌనిక, సీసా అరుణ, తదితరులు ఉన్నారు.





# రావయ్యా.. అయోధ్య రామయ్యా!

బాలరాముడి పాలబుగ్గలు ముద్దాడిన సౌభాగ్యనగరి అయోధ్య. కౌసల్య తనయుడి కౌశలాన్ని తొట్టతొలిగా చూసి పొంగింది అయోధ్య. చందమామను అద్దంలో చూస్తూ పాలబువ్వ తింటున్న రామచంద్రుడిని కండ్లప్పగించి చూసింది అయోధ్య. అంతేనా, బుడిబుడి అడుగుల రాముడి పాదముద్రలు మోసి పరవశించింది. వడివడి పరుగుల రాముడి వాయువేగానికి ఊగిపోయింది. మర్యాదకు మన్ననినిచ్చే దశరథ రాముణ్ని చూసి గర్వించింది. సీతమ్మ తోడుగా వచ్చిన కల్యాణరాముడికి దిష్టి తీసింది. తండ్రిమాటకై కానలకేగిన రాఘవుణ్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించింది. లోక కంటకుడైన దశకంఠుడిని మట్టుపెట్టి వచ్చిన కోదండపాణికి హారతి పట్టింది. సహస్ర నామాల వాడిని శతవిధాలా కీర్తించే భాగ్యం దక్కించుకున్న అయోధ్య మరోసారి మురిసిపోతున్నది. భవ్యమందిరంలో బాలరాముడి దివ్యమూర్తి ప్రతిష్ఠతో%ా% జగదానంద కారకుడికి శుభ స్వాగతం పలుకుతున్నది అయోధ్య.ఇప్పుడు పుణ్యమంతా అయోధ్యదే! యుగాలుగా వినుతికెక్కిన పుణ్యక్షేత్రం పేరు మరోసారి విశ్వ యవనికపై సువర్ణాక్షరాలతో ప్రతిష్ఠితమవుతున్నది. కల్పాంతాలకు వెరవని కల్పతరువు మరో సత్సంకల్పానికి వేదిక అవుతున్నది. ముముక్షువులు చేరి తరించాలనుకునే మోక్షనగరి.. తరలివస్తున్న రాఘవుడికి సుముహూర్తాంజలి ఘటిస్తున్నది.



'ఆలము సేయుటకా.. అయోధ్య పాలన సేయుటకా ఓ రాఘవా.. ఏలావతారమెత్తుకుంటివి రాముడై' అని త్యాగరాజస్వామి కీర్తించినట్టు.. రాముడు యుద్ధం చేయడానికి పుడితే%ా% రావణ సంహారంతో అవతార లక్ష్యం పూర్తికావాలి. కానీ, రాముడు పుట్టింది 'అయోధ్య' కోసం. అయోధ్యా నగర ప్రజల కోసం. కోసల రాజ్య సౌభాగ్యం కోసం. అవనిపై మానవుడు ధర్మబద్ధంగా, న్యాయ సమ్మతంగా ఎలా నడుచుకోవాలో తెలియజేయడం కోసం.రామచంద్రుడు దశరథ మహారాజు కన్నులపంట. కౌసల్యాదేవి నోముల పంట. రాముడి రాకకోసం వీళ్లిద్దరు మాత్రమే కాదు.. అయోధ్యంతా ఎదురుచూసింది. వారందరి తపఃఫలంగా నారాయణుడు నరుడిగా అవతరించి.. అవనిని తరింపజేసిన వైనం. ధర్మ, జ్ఞాన స్వరూపమైన అయోధ్యను ఎంచుకోవడం రామలీల. తాను ఇక్కడే పుడతాననీ, రావణుడిని సంహరిస్తాననీ, ఈ ధరణిని పదకొండువేల సంవత్సరాలు పాలిస్తాననీ స్వయంగా విష్ణుమూర్తి చేసిన ప్రకటన%ా% అయోధ్యకు జాతర. రావణుడి దురహంకారానికి పాతర.అయోధ్య అంటే శత్రువులు ఎవరూ జయించలేనిది అని అర్థం. అయోధ్య అంటే.. వైకుంఠం అని తాత్విక భావం. అందుకే.. ఆ వైకుంఠనాథుడు అయోధ్యను తన జన్మభూమిగా ఎంపిక చేసుకున్నాడేమో! పవిత్రమైన



సూర్యవంశంలో.. దార్శనికుడైన దశరథుడి నందనుడిగా రావాలనుకున్నాడు. పుత్రకామేష్ఠి ఫలితంగా కౌసల్య కడుపు పండింది. నిత్య వసంతంతో శోభిల్లే అయోధ్యలో నవ వసంత నవమి (చైత్ర శుద్ధ నవమి) నాడు రాజీవ లోచనుడు కన్ను తెరిచాడు. పసి రాముడి ముసిముసి నవ్వులకు సరయూ ఉప్పొంగింది. రాచవీధుల్లో వెలుగులు. పురవాడల్లో జిలుగులు. ఒక యుగం ముందే.. అయోధ్యకు దీపావళి వచ్చేసింది. నేటికీ శ్రీరామ నవమి సందర్భంగా అయోధ్యలో దీపావళి జరుగుతున్నది. సరయూ తటిపై వెలిగించిన దీపాలు.. ఆ నదీమతల్లి జల తరంగిణులపై తటిల్లతా హారాలై రామచంద్రుడికి హారతి పడతాయి. 'సియావర్ రామచంద్ కీ జై..' అని అయోధ్య అంతా రాజారాముణ్ని ఎలుగెత్తి కీర్తిస్తుంది.

## ధనధాన్యవాన్

ముక్కోటి దేవతలు ముచ్చటగా ఎదురుచూస్తున్న సుముహూర్తం ఆసన్నమైంది. కొద్ది గంటల్లో బాలరాముడి ప్రతిష్ఠ జరగనుంది. న్యాయ సమ్మతంతో అయోధ్యకు మళ్లీ పునర్వైభవం పట్టింది. యుగాల కిందటే అయోధ్య అద్భుత నగరి. కోసల రాజధాని వైభవాన్ని రామాయణంలో వాల్మీకి విశేషంగా వర్ణించాడు. స్కాంద పురాణంలోనూ ఈ మోక్షపురి విలక్షణత 'అయోధ్య ఖండం' పేరుతో కనిపిస్తుంది. మార్కండేయ పురాణం, నృసింహ పురాణంలోనూ అయోధ్య ప్రస్తావన ఉంది.

కోసలో నామ ముదితః స్ఫీతో జనపదో మహాన్

**నివిష్టః సరయూతీరే ప్రభూత ధనధాన్యవాన్**

(వాల్మీకి రామాయణం- బాలకాండ)

'సరయూ నదీ తీరంలో కోసల అనే సుప్రసిద్ధ ప్రదేశం ఉంది. అది ధనధాన్య సంపదలతో తులతూగుతూ ఉంటుంది. అందుకే అక్కడి ప్రజలు ఎంతో సంతోషంగా జీవనం సాగిస్తుంటారు. అలాంటి కోసల దేశంలో అయోధ్య అనే పేరున్న మహానగరం ఉంది. ఈ నగరాన్ని మనువు స్వయంగా నిర్మించాడు. అందుకే అది లోక ప్రసిద్ధమైంది. ఆ మహానగరం పన్నెండు యోజనాల పొడవు, మూడు యోజనాల వెడల్పుతో గొప్పగా విలసిల్లుతుంటుంది' అని అయోధ్య విస్తీర్ణం సహా అనేక విశేషాలను తెలియజేశాడు ఆదికవి వాల్మీకి. గొప్ప రాజ్యం ఎలా ఉండాలి? రాజ్య నిర్మాణం ఎలా ఉండాలి? ప్రజల పట్ల పాలకులు ఎలా వ్యవహరించాలి? పాలకులపై ప్రజలకు ఎలాంటి అభిప్రాయం ఉండాలి? ప్రజాక్షేమం, జన జీవనం ఎంత హాయిగా ఉండాలి.. ఇవన్నీ అయోధ్యను ఉటంకిస్తూ విశ్లేషించాడు.'అయోధ్య చుట్టూ ఇంపైన ప్రాకారాలు.. సొంపైన ద్వారాలు.. ద్వార బంధనాలు కలిగి ఉంటుంది. నగరంలో వరుసలు తీరిన అంగళ్లు కనిపిస్తాయి. యంత్రాలు, ఆయుధాలతో పరిపుష్టమైన రక్షణ వలయం రాజధానిని కంటికి రెప్పలా కాపాడుతుంటుంది. సకల కళలకూ కాణాచిగా ఈ నగరం అలరారుతుంటుంది. మేలుజాతి గుర్రాలు, వేగంగా పరిగెత్తగల ఏనుగులు, ఎద్దులు, ఒంటెలు ఎన్నెన్నో ఇక్కడ కనిపిస్తుంటాయి. జూదపు పలకలాగా అష్టపద్మాకారంలో ఉన్న చిత్రవిచిత్ర రాజగృహాలు కోకొల్లలు..' వాల్మీకి రామాయణంలో అయోధ్య వర్ణన ఇలా ఇంపుగా సాగిపోతుంది.

సర్వస్వం.. రామచంద్రుడే

అయోధ్య ఎంత విశాలమో.. అయోధ్యవాసుల హృదయాలూ అంతే విశాలం. రాముడు పుట్టిన్నాటి నుంచీ ఇంటింటా రామనామం ప్రతిధ్వనించేది. రాముడి చూపు కోసం పరివార సమేతంగా కోటలోకి వెళ్తుండేవారు. రాజ దర్శనం కన్నా%ా% రామ దర్శనం మిన్నగా భావించేవారు. వంతులవారీగా వెళ్లి బాలరాముడిని చూసి.. మనసంతా రామతత్వాన్ని నింపుకొనేవారు. పొద్దువాలిపోతుండగా ఇండ్లకు చేరేవారు. వాళ్ల దేహాలు మాత్రమే తిరుగుముఖం పట్టేవి. మనసు మాత్రం రాముడి చెంతే నిలిచి ఉండేది. అయోధ్యలోని ఆబాలగోపాలమూ రాముడిని తమవాడిగా భావించేవారు. తన రాజ్యప్రజలు రాముణ్ని అంతగా ఆరాధిస్తున్నారన్న ముచ్చట తెలిసి దశరథ మహారాజు ముచ్చటపడేవాడట. 'అయోధ్యా పట్టణీ ప్రజ కంటిపాప వెలుగు' అని దశరథ మహారాజు రాముణ్ని పిలిచేవాడని 'రామాయణ కల్పవృక్షం' కావ్యంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ చేసిన ప్రయోగం అయోధ్యవాసులకు రాముడంటే ఎంత ప్రీతో తెలియజేస్తుంది. రఘుకుల తిలకుణ్ని వేనోళ్లా కీర్తించిన అయోధ్యవాసులు నిజంగా అదృష్టవంతులే! రామచంద్రుడి కాలంలోనే పుట్టడానికి వాళ్లు జన్మజన్మల తపస్సు చేసుకొని ఉంటారని భాగవతుల భావన.

## సీతారాముడికి స్వాగతం

శుక్ల పక్ష చంద్రుడిలా దినదిన ప్రవర్ధమానమై ఎదుగుతున్న రామచంద్రుడిని చూసి పులకిస్తున్న అయోధ్యకు విశ్వామిత్రుడి రాక అశనిపాతమైంది. యాగ సంరక్షణకు రాముణ్ని పంపాలని విశ్వామిత్రుడు కోరగా.. దశరథుడు హతాశుడయ్యాడు. చతురంగ బలాలతో తానే వస్తానంటాడు కానీ, రాముణ్ని పంపడానికి సాహసించడు. ఈ సందర్భంలో రాజ మందిరంలో దశరథుడు ఎంతగా వగచాడో%ా% అయోధ్య పురవాసులూ అంతే కుదేలయ్యారు. రాముడు యాగ రక్షణకు విశ్వామిత్రుడి వెంట వెళ్తున్నాడన్న వార్త దావానలంలా నగరమంతా వ్యాపించింది. పిల్లలు, తల్లులు, పెద్దలు అందరూ బాలరాముడిపై పెద్ద భారం మోపుతున్నారే అని కంగారుపడ్డారు. యాగం పూర్తయిన వెంటనే వస్తాడని తెలిసినా.. ఆ కొన్ని రోజులు కూడా రాముణ్ని చూడకుండా ఎలా ఉండగలమని వాళ్ల బాధ. అంతలోనే.. విశ్వామిత్రుడితో వెళ్తే విశ్వవిజేతగా నిలిచే శక్తి సామర్థ్యాలు తమ రాముడికి వస్తాయని ఊరడిల్లారు.వశిష్ఠుడు చెప్పినట్టుగా, దశరథుడు ఆశించినట్టుగా, అయోధ్యవాసులు కోరుకున్నట్టుగా.. విశ్వామిత్రుడి అనుగ్రహంతో రాముడు సర్వాస్త్ర ప్రవీణుడయ్యాడు. రాముడిగా వెళ్లి కల్యాణధాముడిగా తిరిగివచ్చాడు. నవదంపతులు నగరంలోకి అడుగుపెట్టే వేళకు ప్రతి ఇంటిపైనా పతాకాలు ఎగురవేశారు ప్రజలు. ప్రతి లోగిలినీ ముగ్గులతో ముచ్చటగా తీర్చిదిద్దారు. ప్రతి వీధీ జనంతో కిటకిటలాడింది. తమ ఇంట్లోనే పెండ్లి అయిందన్నట్టుగా అందరూ జేజేలు కొడుతూ.. మంగళాశీర్వాదాలు పలుకుతూ కొత్తజంటను స్వాగతించారు. నగరంలోని ప్రముఖులు, పండితులు స్వయంగా దశరథుడి దగ్గరికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా విశ్వామిత్రుడి వెంట వెళ్తున్న రాముణ్ని చూసి దిగాలు పడిన అయోధ్య ప్రజలు.. జానకి రాముడిగా తరలివస్తున్న తమ వేల్పును చూసి వేనోళ్లా అభినందించారు. 'బొమ్మ వధువు.. అంత అందంగా ఉంద'ని రెప్పవాల్చకుండా సీతమ్మ వంకే చూసి మురిసిపోయారని విశ్వనాథ ప్రస్తావించారు.

## పట్టాభిరాముడి కోసం..

రఘువంశంలో అందరూ యోధులే! ప్రజారంజక పాలకులే! వారి పాలనలో ధర్మం నాలుగు పాదాల మీద నడిచింది. ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లారు. తమ పూర్వికుల కీర్తిని మరింత ఇనుమడింపజేశాడు

దశరథుడు. ప్రజలను కన్నబిడ్డల్లా పాలించాడు. అయినా.. తమ రాముడు ఎప్పుడెప్పుడు పట్టాభిరాముడు అవుతాడా అని ఎదురుచూసేవారు కోసల ప్రజలు. ఆ ముహూర్తం రానే వచ్చింది. రాముణ్ని ఇంతగా ఆరాధిస్తున్న ప్రజలకు అతణ్ని రాజును చేయడం కన్నా విలువైన బహుమతి ఏముంటుందని అనుకున్నాడు దశరథుడు. ప్రజాభిప్రాయం కోరాలనుకున్నాడు. నగర ప్రజలను, జానపదులను, ప్రముఖులను, సామంత రాజులను పిలిపించుకొని తన అభిప్రాయం వారితో పంచుకున్నాడు. రామ పట్టాభిషేకానికి అందరూ ముక్తకంఠంతో అంగీకరించారు.

ఇచ్ఛామో హి మహాబాహుం రఘువీరం మహాబలం
గజేన మహతా యాంతం రామం ఛత్రావృతాననమ్
(అయోధ్య కాండ)

'శత్రుంజయ గజాన్ని అధిరోహించి, శ్వేతచ్ఛత్ర ఛాయలో పురవీధుల్లో ఊరేగుతూ వచ్చే రాముణ్ని చూడాలనీ, చూసి ఆనందించాలనీ మేమంతా మిక్కిలి ఉవ్విళ్లూరుతున్నాం' అని ప్రకటించారు. 'దశరథ మహారాజా! మీ కుమారుడు సకల కల్యాణ గుణాలకు పెన్నిధి. దైవతుల్యుడు, ధీశాలి. ఈ లోకంలో రాముడి వంటి సత్పురుషుడు మరొకడు లేదు. శ్రీరాముడు చంద్రుడిలా ప్రజలకు ఆహ్లాదకారుడు. బుద్ధిలో బృహస్పతి, పరాక్రమంలో సాక్షాత్తూ ఇంద్రుడు' అని సభలోని వారంతా రాముణ్ని తామెంతగా ఆరాధిస్తున్నారో ప్రకటించారు. రాముడిపై అయోధ్యవాసులకున్న అభిమానం ఎంతటిదో మరోసారి నిరూపితమైంది. 'రేపే రాముడికి పట్టాభిషేకం' అని ప్రకటించాడు దశరథుడు.తమ కంటి ముందుపెరిగిన చంటిపాప.. తమను కంటికిరెప్పలా కాపాడే రాజవుతున్నాడని అయోధ్య పులకించింది. ఆ రోజంతా సంబురాలే. ప్రతి ఇంటా సందడే. వీధి వీధంతా జనాలే. రామచంద్రుడి నివాసానికి తండోపతండాలుగా ప్రజలు రాసాగారు. ఏ గవాక్షంలో నుంచైనా రాముడి కొనచూపైనా సోకకపోతుందా అని ఆశపడ్డారు. పట్టాభిషేకానికి ఏ విఘ్నాలూ రాకూడదని తమ ఇష్టదేవతలను పూజించారు. దారికి ఇరువైపులా అరటిబోదెలు కట్టి.. పచ్చతోరణం చుట్టారు. ఎప్పుడెప్పుడు సూర్యుడు ఉదయిస్తాడా అని ఎదురుచూడసాగారు. రాత్రి జాములు దాటుతున్నా.. ఇండ్లను అలంకరిస్తూ కాలం గడిపారు. పొద్దు పొడవకముందే వాకిట్లో కస్తూరి కలిపి కల్లాపి చల్లారు. రంగవల్లులు తీర్చిదిద్దారు. మంగళవాద్యాలు మోగించారు. జానపదులు పాటలతో హోరెత్తించారు. రాముడి రాకకై వేయికండ్లతో ఎదురుచూస్తూ%ా% రోజంతా గడిపారు.

## వెడలెను కోదండపాణి..

'తామొకటి తలిస్తే.. దైవం మరొకటి తలచిందని' సామెత. పితృవాక్య పరిపాలన కోసం రాముడు 14 సంవత్సరాలు అడవికి వెళ్తున్నాడు అని తెలిసి అయోధ్య ఘొల్లుమన్నది. రాముడు రాజు అవుతాడన్న తమ కలలు కల్లలయ్యాయని కన్నీళ్లు పెట్టుకున్నారు ప్రజలు. ఛత్రఛాయలో ఉండాల్సిన రాముడు.. నారచీరలు ధరించడాన్ని భరించలేక పోయారు. అంతఃపుర రాజకీయాల గురించి చెవులు కొరుక్కున్నారు. ఎవరికి వారే రాముడి వెంట అడవికి వెళ్లడానికి నిర్ణయించుకున్నారు. 'రాముడు అడవికి వెళ్తే.. ఇక్కడుండి ఏం చేస్తాం.. మనమూ వెళ్లిపోదాం. రాఘవుడున్న నెలవే అయోధ్య. ఆయనతోనే మనకు సయోధ్య' అని నిశ్చయించుకున్నారు. సీతాలక్ష్మణ సమేతుడై రథమెక్కాడు రాముడు. రథం కదులుతున్నది. మదపుటేనుగులు కోపంతో ఘీంకరించాయి. గుర్రాలు పాదాలపై నిలవక తత్తరపాటుగా కదిలాయి. పిల్లలు, పెద్దలు, మూడుకాళ్ల ముసళ్లు కూడా రథం వెంట నడవసాగారు. తనను అందుకోవాలన్న ప్రజల యాతన చూసి రథాన్ని నెమ్మదించమన్నాడు రాఘవుడు. 'ఒక్కసారి రామయ్య ముఖం చూడనివ్వండి..' అంటూ రథం వెంట పరుగులు తీశారట కొందరు. రాఘవుడు వెళ్లింది మొదలు అయోధ్య సౌభాగ్యం కోల్పోయింది. ఆవులు పాలు ఇవ్వడం మానేశాయట. లేగలు పాలు తాగడం మర్చిపోయాయట. సూర్యుడు త్వరగా అస్తమించాడట. పిల్లలు తినడం మానేశారట. తల్లులు వంట చేయడం ఆపేశారట. అగ్నిహోత్రం ఆరిపోయిందట. రాముడి వెంట వెళ్లిన వాళ్లు మర్నాడు తిరిగి వస్తే.. వారిని అందరూ నిందించారట. 'ఏం సాధించాలని వెనక్కి వచ్చారు' అని పెదవి విరిచారట. ఇవీ రాముడిపై

## అయోధ్యవాసులకు ఉన్న ప్రేమాభిమానాలు.

శుభస్వాగతం ప్రియపరిపాలకా..

రామ విరహంతో విలపించిన అయోధ్య కళ తప్పింది. తమ ప్రభువు లేక అయోధ్యవాసులు కుంగిపోయారు. కానీ, అయోధ్య రాముడు ఎక్కడ అడుగుపెడితే అది క్షేత్రమవుతుందని వాళ్లకు వాళ్లు సముదాయించుకున్నారు. రాముడు మునకేసిన నీళ్లు తీర్థాలు అవుతాయని మనసుకు సర్దిచెప్పుకొన్నారు. 14 ఏండ్లు గతించాయి. రాముడు వచ్చాడు. సీతాసమేతంగా వచ్చాడు. రావణాసురుణ్ని అంతమొందించి జగదభిరాముడిగా వచ్చాడు. అవతార లక్ష్యం నెరవేర్చుకొని అయోధ్య పాలనకు మళ్లీ వచ్చాడు. పట్టాభిరాముడు అయ్యాడు. అయోధ్యవాసుల ఆనందం అంతా ఇంతా కాదు. ధర్మపాలనలో తరించింది అయోధ్య. నెలకు మూడు వానలతో పసిడి పంటలు పండాయి. ధర్మమూర్తి పాలనతో రాజ్యమంతా ధర్మమే.అనర్థం లేదు, వ్యాధుల్లేవు, దొంగల్లేరు, వంచకుల్లేరు, పిల్లలకు కర్మ చేయాల్సిన దుస్థితి పెద్దలకు పట్టలేదు, అకాల మరణాల్లేవు. ఆనందమూర్తి పాలనలో అయోధ్య ప్రజలు బ్రహ్మానందం పొందారు. రామరాజ్యం యుగయుగాలకు ఆదర్శ రాజ్యమైంది. శ్రీరాముడి పరిపాలన%ా% పాలకులకు పాఠమైంది. ఇన్నాళ్లకు అయోధ్య కొత్తకళ సంతరించుకుంది. రాముడు పుట్టిపెరిగిన ప్రాంతంలో దివ్యమందిరం వెలిసింది. ఆ కోవెలలో కోదండపాణి బాలరాముడిగా కొలువుదీరుతున్నాడు. ఈ రాముడు ఎక్కడికీ వెళ్లడు. తరతరాలు నిలిచి ఉంటాడు. యుగయుగాలు అనుగ్రహిస్తాడు. ఈ పుణ్యం కేవలం అయోధ్యది మాత్రమే కాదు.. మన యావత్ భారతానిది. సమస్త హైందవానిది. సంపూర్ణ ప్రపంచానిది. మొత్తం విశ్వానిది.

## అయోధ్యలో తీర్థాలు

రాముడు నడయాడిన అయోధ్యలోని ప్రతి నెలవూ కోవెలే! రాముడు సేవించిన, స్నానం ఆచరించిన ప్రతి చెలిమె పుణ్య తీర్థమే!! అయోధ్య నగరంలో ఎన్నెన్నో తీర్థాలున్నాయి. వాటిలో ప్రధానమైనవి కొన్ని. గో ప్రసాద తీర్థం ముఖ్యమైనదిగా చెబుతారు. ఇక్కడే అయోధ్యలో ఉన్నవారందరికీ రాముడు దివ్యగతులు ప్రసాదించాడని అంటారు. మనుషులకు మాత్రమే కాదు పక్షులకు, క్రిమికీటకాలకు కూడా ముక్తినిచ్చాడట. గో ప్రసాద తీర్థంతోపాటు చక్రతీర్థం, అగ్ని తీర్థం, బృహస్పతి తీర్థం, బ్రహ్మకుండ తీర్థం, కోటి తీర్థం, సప్తర్షి తీర్థం, బిల్వ తీర్థం, రామ తీర్థం%ా% ఇలా అయోధ్యలోని బహుళ తీర్థాల విశేషాల గురించి విష్ణుపురాణంలో కనిపిస్తుంది.

## గంగమ్మ చెల్లి సరయూ

అయోధ్యలోని సరయూ నది గంగ అంత పవిత్రమైనది. గంగ శ్రీహరి కుడి పాదం నుంచి ఉద్భవిస్తే%ా% సరయు ఎడమ పాదం నుంచి పుట్టిందని విష్ణు పురాణం చెబుతున్నది. బ్రహ్మ నుంచి ఆవిష్కృతమైన మానస సరోవరం నుంచి సరయూ ప్రవాహం మొదలవుతుంది. రాముడు స్నానం చేయడంతో సరయూ మరింత పవిత్రతను సంతరించుకుందని భాగవతుల విశ్వాసం. చివరికి రాముడు అవతార పరిసమాప్తి చేసింది కూడా సరయూలోనే. శ్రీరామ నవమి (చైత్ర శుద్ధ నవమి) నాడు సర్వతీర్థాలూ అయోధ్యకు చేరుకుంటాయట. వేదాలు తమ శక్తులతో సరయూలోకి ప్రవేశిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. దేవతలు, మునులు నదిలో స్నానం చేసి తరిస్తారట. తులసీదాసు 'రామచరిత్ మానస్' కావ్యాన్ని శ్రీరామ నవమి నాడే, సరయూ ఒడ్డునే ప్రారంభించాడని తెలుస్తున్నది. ఇంతటి పవిత్రమైన నదీమతల్లి దర్శనం, అందులో పుణ్యస్నానం జన్మకో అదృష్టం.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



చిరునవ్వుతో మెస్మరైజ్ చేస్తున్న అన్వేషి జైన్..

## కాస్త బ్రేక్ కావాలి!

అచ్చ తెలుగు అందం శ్రీలీలకు అవకాశాలైతే వస్తున్నాయి కానీ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. అరంగేట్రం చేసిన అనతికాలంలోనే ఈ భామ తారాపథంలో దూసుకుపోయింది. యువతరంలో తిరుగులేని ఫాలోయింగ్ సంపాదించుకోవడంతో వరుసగా భారీ అవకాశాలు వరించాయి. అయితే ఆ స్థాయిలో విజయాలు దక్కలేదు. ఇటీవల విడుదలైన 'గుంటూరు కారం' చిత్రంలో శ్రీలీల పాత్రకు అంతగా ప్రాధాన్యం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సినిమాలకు కాస్త విరామమిచ్చి తన చదువుపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందట. శ్రీలీల వైద్య విద్యార్థిని అనే విషయం తెలిసిందే. ఓవైపు సినిమాలు చేస్తూనే ఈ అమ్మడు చదువును కూడా కొనసాగిస్తున్నది. గత రెండేళ్లుగా వరుస షూటింగ్స్‌తో చదువుపై అంతగా దృష్టి పెట్టలేకపోయిందట. ప్రస్తుతం ఈ భామ చేతిలో రెండు చిత్రాలున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి చదువుపై దృష్టిపెట్టబోతున్నదట.





## ఉత్తరాఖండ్.. కలకండ!

నేహా సోలంకి.. సో లక్కీ. చకచకా అవకాశాలు కొట్టేస్తున్నది. బిరబిరా గ్లామరస్ తారల జాబితాలో చేరిపోతున్నది. గతంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసింది కాబట్టి.. టేక్ విలువ తెలుసు. బ్రేక్ ఎలా తెచ్చుకోవాలో కూడా తెలుసు. 'గేమ్ ఆన్' మూవీ ట్రెయిలర్ కోసం ఇదిగో ఇలా.. నీలవర్ణ అవతారమెత్తింది నేహా.

## సిద్ధార్థ్‌రాయ్ ప్రేమకథ

దీపక్ సరోజ్ కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'సిద్ధార్థ్ రాయ్'. వి.యశస్వీ దర్శకుడు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ సంస్థలు నిర్మించాయి. మంగళవారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో సిద్ధార్థ్ రాయ్ బాల్యం నుంచి ఇరవై ఏళ్ల వయసు వరకు జీవితాన్ని ట్రైలర్‌లో చూపించారు. ఓ దశలో ఎలాంటి భావోద్వేగాలు లేని సిద్ధార్థ్‌రాయ్ అనుకోని సంఘటనల వల్ల కోపస్వభావిగా, అహంకారిగా మారతాడు. అవే అతని పాలిట శత్రువులవుతాయి. ఈ నేపథ్యంలో అతను పడే సంఘర్షణతో ట్రైలర్ ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. మల్టీపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో దీపక్ సరోజ్ మెప్పించాడు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ మట్లాడుతూ..ఇలాంటి కాన్సెప్ట్ ఇప్పటివరకు రాలేదని, ఈ తరహా సినిమాలు తీయాలంటే చాలా ధైర్యం కావాలన్నారు.





## అన్నీ పర్‌ఫెక్ట్‌గా కుదిరాయి

లావణ్య త్రిపాఠి, అభిజిత్, అభిజ్ఞ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్'. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకుడు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఆద్యంతం చక్కటి వినోదంతో సాగే సిరీస్ ఇది. ప్రతీ పాత్ర నవ్వుల్ని పంచుతుంది. కాన్సెప్ట్ కూడా కొత్తదనంతో ఆకట్టుకుంటుంది. లావణ్య త్రిపాఠి పర్‌ఫార్మెన్స్ ప్రధానాకర్షణగా నిలుస్తుంది' అన్నారు.



## సందేశంతో 'బిఫోర్ మ్యారేజ్'

భరత్, నవీన రెడ్డి జంటగా నటిస్తున్న చిత్రం 'బిఫోర్ మ్యారేజ్'.శ్రీధర్ రెడ్డి దర్శకత్వంలో ఎద్దుల జగదీశ్వర్ రెడ్డి నిర్మించారు. ఈ నెల 26న విడుదలకానుంది. మంగళవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. దర్శకుడు మట్లాడుతూ 'న్యూఏజ్ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీ ఇది. పెళ్లికి ముందు చేసే కొన్ని పొరపాట్ల వల్ల జీవితం అనూహ్య మలుపులు తీసుకుంటుంది.ఇదే అంశాన్ని ఈ సినిమాలో చూపించాం. లవ్, రొమాన్స్‌తో పాటు అంతర్లీనంగా చక్కటి సందేశం ఉంటుంది' అన్నారు. యథార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తీశామని నిర్మాత ఎద్దుల జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: రాజశేఖర్ రెడ్డి, సంగీతం: పీఆర్, దర్శకత్వం:శ్రీధర్ రెడ్డి.

# మోటార్ వెహికిల్ యాక్ట్ పాటించాలి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మోటార్ వెహికిల్ యాక్ట్ పాటించాలని ఉల్లంఘించిన వారు శిక్షార్హులవుతారని మిర్యాలగూడ ఎంవిఐ శీలం ప్రవీణ్ కుమార్రెడ్డి తెలిపారు బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో జరిగిన డ్రైవర్స్ డే సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలకు పైబడిన వారు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగి అమాయకులు బలవుతున్నారన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్లను అనుమతించవద్దన్నారు. బస్సు డ్రైవర్లు ప్రయాణికులను గమ్యస్థానం చేర్చే వరకు జాగ్రత్త వహించాలన్నారు. సమావేశంలో డిపో మేనేజర్ బి.పాల్, సీఐ సంధ్యారాణి పాల్గొన్నారు.

# జై స్వరాజ్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థిగా పురం సంతోష్ కుమార్ నియామకం





నకిరేకల్ అక్షిత ప్రతినిధి

హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ లోని జై స్వరాజ్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన పురం సంతోష్ కుమార్ కి బుధవారం రోజున జై స్వరాజ్ పార్టీ జాతీయ అధినేత కాసాని శ్రీనివాస్ రావు గౌడ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.పురం సంతోష్ కుమార్ కు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గా నియమించారు.మరియు జాతీయ పార్టీ అధికార ప్రతినిధి గా పార్టీ రాష్ట్ర,జాతీయ కార్యవర్గ సభ్యుల అభీష్ట%శీ% మేరకు అధికారికంగా నియమించారు.కాసాని శ్రీనివాస్ రావు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో పది హేడు లోక్ సభ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో నూట డెబ్బై ఐదు అసెంబ్లీ, ఇరవై ఐదు లోక్ సభ స్థానాల్లో పోటి చేస్తున్నామని భువనగిరి ఎంపీ గా పురం సంతోష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించి ఢిల్లీ పీఠం మీద కూర్చొబెడతమని ఆయన మాట్లాడుతూ అన్నారు.అదే విధంగా పురం సంతోష్ కుమార్ మాట్లాడుతూ నాకు ఇంత పెద్ద పార్టీ బరాన్ని అప్పగించిన పార్టీ అధినేత కాసాని శ్రీనివాస్ రావు గౌడ్ గారికి మరియు పార్టీ జాతీయ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బెంగుళూరులో మాయం

హైదరాబాద్‌లో ప్రత్యక్షం

బాలుడి ఆచూకీని కనిపెట్టిన సోషల్ మీడియా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆదివారం బెంగళూరు నుండి తప్పిపోయిన 12 ఏళ్ల బాలుడు బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని నాంపల్లి మెట్రో స్టేషన్‌లో ప్రత్యక్షమయ్యాడు. పోలీసులు వెతికినా సాధ్యం కాని అతని ఆచూకీని సోషల్ మీడియా కనిపెట్టేసింది. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. ఆ పిల్లాడు తన చేతిలో ఉన్న 100 రూపాయలతో బెంగళూరు నుంచి బయలుదేరి.. 570 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కు చేరుకున్నాడు. మిస్ అయిన బెంగళూరు నుంచి అతన్ని ట్రాక్ చేసి, రీచ్ అయ్యేందుకు ప్రయత్నించిన ప్రతిసారి అక్కడి నుంచి జంప్ అవుతున్నాడు బాలుడు. చివరకు మూడు రోజుల తరువాత పిల్లాడి ఆచూకీ హైదరాబాద్‌లో లభించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.బెంగళూరులోని డీన్స్ అకాడమీకి చెందిన ప్రణవ్(12).. మూడు రోజుల క్రితం మిస్ అయ్యాడు. ఉదయం 11 గంటలకు వైట్‌ఫీల్డ్‌లోని కోచింగ్ సెంటర్ నుంచి బయలుదేరిన ప్రణవ్.. చీకటి పడినప్పటికీ ఇంటికి రాలేదు. దాంతో కంగారు పడిన ప్రణవ్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రవణ్ కదలికలను గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఉదయం 11 గంటలకు కోచింగ్ సెంటర్ నుంచి బయటకు వెళ్లిన ప్రణవ్.. మధ్యాహ్నం 3 గంటలకు యెమ్లూర్ సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద కనిపించాడు. ఆ కాసేపటికే బెంగళూరులోని మేజిస్టిక్ బస్ టెర్మినస్‌లో సాయంత్రం బస్ దిగాడు. చివరగా ప్రణవ్ అక్కడే కనిపించాడు. అక్కడి నుంచి మైసూర్‌కు, ఆ తరువాత చెన్నైకి, చెన్నై నుంచి హైదారబాద్‌కు చేరుకున్నాడు. అయితే, ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. ప్రణవ్ వద్ద కేవలం రూ. 100 ఉన్నాయట. డబ్బుల కోసం తన వద్దనున్న పార్కర్ పెన్నులను విక్రయించాడట. ఒక్కో పెన్నును రూ. 100 చొప్పున విక్రయించి డబ్బులు సమకూర్చుకున్నాడు. ప్రణవ్ పెన్నులు విక్రయిస్తున్నట్లుగా సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా కనిపించింది. అయితే, ప్రణవ్ ఆచూకీ తెలియకపోవడంతో.. పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. మరోవైపు తీవ్ర ఆందోళనలో ఉన్న అతని తల్లిదండ్రులు.. ప్రణవ్‌ను కనిపెట్టేందుకు సోషల్ మీడియాను ఆశ్రయించారు. ప్రణవ్ ఫోటోను, అతను రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న ఫుటేజీని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి.. అతని ఆచూకీ తెలిస్తే చెప్పాల్సిందిగా అభ్యర్థించారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అబ్బాయి ఆచూకీని కనిపెట్టేందుకు చాలా మంది దీనిని రీపోస్ట్, షేర్ చేశారు. మొత్తానికి మూడు రోజులు గడిచిన తరువాత.. బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి మెట్రో స్టేషన్‌లో ప్రణవ్‌ను ఓ వ్యక్తి గుర్తించాడు. సోషల్ మీడియాలో ప్రణవ్ మిస్సింగ్ పోస్ట్ చేసిన వ్యక్తి.. ప్రణవ్ తన ఎదుటే ఉండటాన్ని గమనించాడు. వెంటనే అతన్ని పట్టుకుని.. అతని తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. ఆపై విషయాన్ని పోలీసులకు కూడా తెలియజేశాడు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి...కలెక్టర్ హరి చందన





నల్గొండ, అక్షిత ప్రతినిధి :

జిల్లాలో మంజూరై పెండింగ్ లో నున్న పనులు సత్వరం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి పంచాయతీ రాజ్,అర్%డ%బి,వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ,విద్య మౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ,మిషన్ భగీరథ ఇంజనీరింగ్ ఎస్.ఈ.లు, ఈ.ఈ.లు,డి. ఈ.లతో ఆయా శాఖలు చేపట్టిన పనులు ప్రగతి,పెండింగ్ పనులు పై సమీక్షించి సూచనలు చేశారు.పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన అంగన్ వాడి భవనాలు,పి.హెచ్.సి.సబ్ సెంటర్ భవనాలు నిర్మాణ పనులు ప్రగతి సమీక్షించి మంజూరైన పనులు ఇప్పటివరకు మొదలు పెట్టని పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఇంకా మొదలు పెట్టని పనులు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ తో పాటు మిషన్ భగీరథ, విద్యా,మౌలిక సదుపాయాల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు విభజించు కొని మండలం వారీగా పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.జి.పి. భవనాలు,స్మశాన వాటికల నిర్మాణం లో నున్న వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.విద్య మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా కె.జి.బి.వి.భవనాలు నిర్మాణం,పి.ఎం.శ్రీ కింద అదనపు గదుల నిర్మాణం పనులు సమీక్షించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో పి.అర్.ఎస్. ఈ తిరుపతయ్య, అర్%డ%బి ఎస్.ఈ.రాజేశ్వర్ రెడ్డి,మిషన్ భగీరథ ఎస్. ఈ వెంకటేశ్వర్లు, విద్య,మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఈ.ఈ విరూపాక్ష,,జడ్.పి.సి. ఈ. ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,డి.పి. ఓ.విష్ణు వర్ధన్ రెడ్డి,సి.పి. ఓ బాల శౌరి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు తదితరులు ఉన్నారు.

# అలసత్వం వద్దు.... సమన్వయంతో పనిచేయాలి







## ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎసి పాటిల్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలో ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించకుండా సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవవ్ పాటిల్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా డంపింగ్ సమస్య తీవ్రంగా ఉందని, దాని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దానిని తొలగించాలని కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. అభివృద్ధి పనుల్లో వివక్ష చూపారని, చేసిన పనుల్లో నాణ్యత లేదని దానిపై విచారణ జరిపించాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉందని, తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, లోవోల్టేజ్ సమస్య కూడా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరారు. బిఆర్ఎస్ హయాంలో మునిసిపల్ సమావేశలకు రాకుండ జిఓ అమలు చేశారని రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించేందుకు అది అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల పట్ల ఆలసత్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుద్ధం అస్తవ్యస్తంగా ఉందని, దానిని వెంటనే మెరుగుపరర్చాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దాలని కోరారు. రాబోయే వేసవికాలంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీళ్లను శుద్ధిచేసి స్వచ్ఛమైన మంచినీరు అందించాలని కోరారు. అభివృద్ధి పనుల మంజూరు విషయంలో వివక్షత లేకుండా అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించాలన్నారు. అనంతరం కౌన్సిలర్లు నోటు పుస్తకాలు సమర్పించి ఎమ్మెల్యేను సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ తిరునగర భార్గవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డిఓ చెన్నయ్య మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్లు వంగాల నిరంజన్ రెడ్డి, ఉదయ్ భాస్కర్, కొమ్ము శ్రీనివాస్, ఎండి.జానీ, గంధం రామకృష్ణ, దేశిడి శేఖర్రెడ్డి, అబ్దుల్ ఘని, జావీద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి శాస్త్రజ్ఞులు... డాక్టర్ రవీందర్ యాదవ్

కొడంగల్, అక్షిత ప్రతినిధి:

కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బాలికల దినోత్సవ సందర్భంగా ..బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి- డాక్టర్ రవీంద్ర యాదవ్‌బాలికల చదువు సమాజానికి వెలుగు- మండల విద్యాధికారి రామ్ రెడ్డిసమాజంలో స్త్రీ పురుష అసమానతలు తొలగాలి- టీవీవీ రవీందర్ గౌడ్‌రామకృష్ణ సేవా సమితి కోడంగల్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం సందర్భంగా మరియు గతస్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేస్తూ నాయకులు మాట్లాడుతూ వివేకానంద జీవితం యువత ఆదర్శం భావితరాలకు దశ నిర్దేశం సమాజంలో స్త్రీ పురుష సమానతలు తగ్గాలి బాల్య వివాహాలు అరికట్టంలోని మనమందర భాగస్వామి కావాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు,అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ బ్రదర్స్, %ఖఎవీ% వెంకట్ గౌరారం గోపాల్, తెలంగాణ విద్యార్థుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర గౌడ్, ఉపాధ్యాయులు గోపీనాథ్ ఆనంద్ మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.




# పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గా వి వెంకట్రాం నాయక్



అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:

నల్గొండ జిల్లా లోని అడవిదేవులపల్లి మండలం నుండి పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా వి వెంకట్రామ్ నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ధరావత్ సైదులు తో పాటు జిల్లా మహిళా కార్యదర్శిగా పాతులోతు మౌనిక ఎన్నిక కావడం పట్ల మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్బంగా ఎన్నికయిన వారు మాట్లాడుతూ తమ మీద ఎంతో విశ్వాసం ఉంచి రాష్ట్ర జిల్లా స్థాయికి ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చెన్నయ్య,సుంకరి బిక్షం గౌడ్ లకు మరియు ఈ ఎంపిక కు పూర్తిగా సహకరించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి,బత్తిని భాస్కర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దళిత బహుజన శ్రామిక యూనియన్ ( డి బి ఎస్ యు ) తరపునక్యాలెండర్ ఆవిష్కరణ......





కొడంగల్, అక్షిత ప్రతినిధి:

కొడంగల్ వికారాబాద్ జిల్లా( డి బి ఎస్ యు ) ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. స్థానిక కొడంగల్ కడ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి వెంకట్ రెడ్డి ( స్పెషల్ ఆఫీసర్) చేతుల మీదుగా దళిత బహుజన శ్రామిక యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జే వెంకటయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న కోశాధికారి పల్లె వీరేష్ మండల కమిటీ నాయకులు పి అంజయ్య ఎం వెంకటమ్మ , శేఖర్, బి. శేఖనప్ప స్టేట్ కమిటీ మెంబర్స్ తిమ్మప్ప అనంతయ్య ఎస్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

దళిత మహిళలపై అగ్రవర్ణాల వివక్షకు అడ్డుకట్ట వేయాలి



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

గురువారం, 25 జనవరి 2024 పేజీలు : 8

## మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసిన కొరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

హైదరాబాదు తాజ్ డెక్కన్ హెూటల్లో జరిగిన మాదిగ ఇంటెలెక్చుర్స్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మాది గలకి రెండు పార్లమెంటు సీట్లు ఇవ్వాలని రెండు ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వాలని జనాభా దామాషా ప్రకా రం నామినేట్ పోస్ట్ ఇవ్వాలని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లగ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# నీరు విడుదల చేసి పంటలను కాపాడండి

### మంత్రి ఉత్తమ్‌కు జూలకంటి వినతి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మం గళవారం హైదరాబాదులో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ కార్యదర్శి టి సాగర్ మా ట్లాడుతూ సాగర్ ఎడమకాల్వ ఆయకట్టులో నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలలో వరి పంటలు సాగు చేశారన్నారు.....మిగతా 2లో

## వృద్ధాప్యంలో తోడుగా నిలవండి



వార్త 8లో

## పరిటాల రవి వర్ధంతికి కోదాడ నుండి తరలి వెళ్లిన టిడిపి నాయకులు



వార్త 8లో

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలి

వార్త 2లో



## పోలీసు అధికారుల సమీక్షా సమావేశం

వార్త 4లో



## వనదేవతలను దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి



**తాడ్వాయి,అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్, పార్థసా రథి కుటుంబ సభ్యులతో కలిసి మేడారంలో ని సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకు న్నారు. పూజారుల సాంప్రదాయంగా డోలు వాయిద్యాలతో ఘనంగా గద్దల వద్దకు స్వాగతం పలికారు అనంతరం తల్లులకు ప సుపు కుంకుమ పూలు పండ్లు నూతన వ స్త్రాలు బెల్లం కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవదాయ శాఖ అధికారులు లడ్డు ప్రసాదాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో అదనపు కలెక్టర్‌పి. శ్రీజ, ఈవో రాజేంద్రం తాహశీల్టర్ రవీందర్ అర్ఐ సునీ ల్ యాదవ్,బోప్ప సమ్మయ్య దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుమాముల 100 ఫీట్ల రోడ్‌లో అక్రమ నిర్మాణములు కూల్చివేత



వార్త 8లో

# యాసంగి పంటకు రైతులకు రంగనాయక సాగర్ ఎడమ, కుడి కాలువలకు సాగునీరు విడుదల చేసిన మంత్రి కొండ సురేఖ





**సిద్దిపేట జనవరి 24 అక్షిత న్యూస్:**

రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా ఇబ్బందులను అధిక మించి యాసంగి పంటకు రంగనాయక సాగర్ నుంచి సాగునీరు విడుదల చేసినట్లు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్ రిజర్వాయర్ ఎడమ, కుడి కాలువ ల ద్వారా యాసంగి పంట సాగుకు బుధవారం సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎడమ కాలువ పరిధిలోని సిద్దిపేట రూరల్, చిన్నకోడూరు, నారాయణ రావు పేట, ఇల్లంత కుంట, ముస్తాబాద్, తంగళ్లపల్లి, కుడి కాలువ పరిధిలోని సిద్దిపేట అర్బన్, నంగునూరు మండలాల పరిధిలోని చెరువులు మరియు చెక్ డ్యాంల ద్వారా పంటలకు సాగు నీరు అందజేయబడుతుందన్నారు. యాసంగిలో రైతులకు ఊరట కలిగించే కార్యక్రమం కొన్ని ఇబ్బందుల వలన కొంత ఆలస్యం అయినా ఇబ్బందులను అధిగమించి రంగనాయక సాగర్ కుడి, ఎడుమ కాలువల ద్వారా సాగునీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇరిగేషన్ ఇఎన్సీ హరీరామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పూజల హరికృష్ణ , మీసం నాగరాజు మరియు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం సీఐ ని మర్యాదపూర్వ కలిసిన ముత్యాల రాజశేఖర్ రావు

### సిఐని శాలువతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో సీఐగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఆంజనేయులు ని బుధవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఓ బి సి సెల్ చైర్మన్ సుబ్బురు పాండు, స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మిపతి, ముత్యాల సంతోస్, సుదర్శన్, రమేష్, తిరుమలేష్, బాను, మనోజ్, వెంకటేష్, బానుప్రసాద్, అనిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు నూతన త్రీ వీలర్ ఆటో ఆవిష్కరణ-చైర్మన్ గోపి




**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి ...**

ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేసి జీవితం గడుపుతున్న కార్మికులు స్వంతంగా తమ కాళ్లపై నిలబడే విధంగా అతి తక్కువ ధరతో రూపొందించిన త్రీ వీలర్ ఆటో అందుబాటులోకి వచ్చింది. గతంలో జీహెచ్ఎంసీ అధికారులు చెత్త సేకరణ కార్మికులకు స్వచ్ఛ ఆటో టిప్పర్స్ ఇచ్చి చెత్త సేకరణ నిమిత్తం వాడుతుండేవారు జంటనగరాల్లో ఆటో టిప్పర్స్ వాడకంలో ఉండగా, తెలంగాణ స్టేట్ మున్సిపల్ స్వచ్ఛ ఆటో టిప్పర్స్,రిక్షా డ్రైవర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎత్తరి గోపి,తదితర యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు గ్రీస్ కంపనీ వారు చెత్త సేకరణకు త్రీ వీలర్ ఆటోను రూపొందించడం జరిగింది.ఈ త్రీ వీలర్ ఆటో లో పొడి చెత్త,తడి చెత్త వేసుకునే సదుపాయం కల్పించడం,ఆయా చెత్త సేకరణ అనంతరం సులువుగా డంపింగ్ కూడా చేసే విధానం ఏర్పాటు చేసి అందుబాటులో తీసుకు రావడం జరిగింది. కేవలం జంటనగరాలకే పరిమితం కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాల్లో, గ్రామాల్లో కూడా ఈ త్రీ వీలర్ ఆటోను ఉపయోగించుకోవచ్చు. ఇదిలా ఉండగా ఈ ఆటోను కొనుగోలు చేసుకునేందుకు కూడా కంపనీ యాజమాన్యం, యూనియన్ నాయకులు వెసలు బాటు కల్పించారు. అయితే ఈ ఆటోలు అందుబా టులోకి రావడంతో కార్మికులు స్వయం ఉపాధి లభించినట్లు అవుతుంది, అలాగే తమ కాళ్లపై తాము నిలబడే శక్తి లభించినట్లవుతుందని చైర్మన్ ఎత్తరి గోపి వివరించారు. అత్యంత ఆధునిక త్రీ వీలర్ ఆటో బుధవారం నాడు లింగంపల్లి మున్సిపల్ పరిధిలోని అమీన్ పూర్ లో గల డంపింగ్ యార్డ్ వద్ద ఈ ఆటో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మిని ఎస్ బోర్డు మాజీ చైర్మన్ సామా వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆటోను ఆవిష్కరణ చేయగా మున్సిపల్ కార్మికుల యూనియన్ జెఎసి చైర్మన్ ఎత్తరి గోపి, వెంకటేశ్వర రావు, గ్రీస్ కంపనీ తెలంగాణ స్టేట్ తేజస్విని మోటార్ డీలర్ అంజన్న గౌడ్, యూనియన్ నాయకులు ఎడెల్లి సన్నీ,యువ నేతలు తిరుమలయ్య, తిర్మప్ప, కుమార్, సంజీవ తదితరులు అలాగే అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఖమ్మం లోని యస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం ఖమ్మం జిల్లా రెండవ మహాసభ ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీమ్ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని వారు కోరారు. అలాగే ప్రతి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డు ఇవ్వాలని వారు కోరారు.ఈ సమావేశానికి సబాధ్యక్షులు గా జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు వ్యవహరించారు. ఖమ్మం లోని ప్రముఖ డాక్టర్లు రాజశేఖర్ గౌడ్ యలమూడి కావ్య పరికపల్లి శ్రీను లలేశ్వర్ రావు వెంకటేశ్వరవు లక్ష్మీ మణీ చిన్న భాస్కర్ రామలింగం ప్రసాదు నరేష్ సిద్దు నాగభూషణం పుల్లారావు లావణ్య సుధాకర్ ప్రకాశం సుబ్బారావు శ్రీనివాస్ నరసింహ రావు ఆదినారాయణ తదితరులు హాజరయ్యారు.




# నీరు విడుదల చేసి పంటలను కాపాడండి

(మొదటి పేజీ తరువాయి)

సాగునీటి విడుదల అవుతుందన్న ఆశతో కొందరు బోర్లు, బావుల కింద పంటలు సాగు చేశారని మంత్రికి వివరించారు. మొత్తంగా 30 శాతం మేరకు పంటలు సాగయ్యాయని ఇప్పుడు చేతికి వచ్చే సమయంలో సాగునీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి బోర్లు బావులు ఎండిపోయాయని తెలిపారు. సాగర్ ప్రాజెక్టు నుండి 15 టీఎంసీలు నీటిని వాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 10 రోజులపాటు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని అవసరమైతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి ద్వారా నీటిని తెప్పించుకొని పంట పొలాలకు సాగునీటిని విడుదల చేయాలని కోరారు. స్పందించిన మంత్రి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. వారి వెంట సంఘం సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, బసవయ్య పాల్గొన్నారు.

# అక్షిత ఎఫెక్ట్...
# వార్తతో. కదిలిన ఇరిగేషన్
# రెవెన్యూ యంత్రాంగం...



## కబ్జాదారుల కబంధ హస్తంలో కుంటలు....

### జాడ లేని ఇరిగేషన్..రెవెన్యూ అధికారులు..

### నేటికీ కుంటల.పై వార్తలు రాసిన పట్టించుకోని అధికారులు. చర్యలు.శూన్యం..

### నాడు మొండికుంటలో కూల్చివేత్తలు నేడు. అక్రమ నిర్మాణం సక్రమం...

### అక్షిత వార్త. కథనానికి స్పందించిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర లో ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ.పరిరక్షణకు పకడ్బందీగా.భూ సవరణలో రాష్ట్ర.ప్రభుత్వం నీటి వనరులకు పరిరక్షించుకోవాలని పలు సభలు సందర్భాలలో విన్నాం కానీ.


కబ్జాదారుల కబంధ హస్తంలో కుంటలు....

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో.బౌరంపేట్ మొండి కుంట ఎఫ్టి ఎల్ల్ లో సర్వేనెంబర్ 244 ఈ కుంట విస్తరణ నాలుగు ఎకరాల.20 గుంటల సుమారుగా భారీ కాంపౌండ్ వాల్ నిర్మాణం జరిగిందని స్థానికుల సమాచారం. మేరకు నాడు..కూల్చివేత్తలు చేపట్టారు.నేడు..అదే కుంటల్లో అక్రమ నిర్మాణం సక్రమం ఎలా జరిగింది. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు కబ్జాదారులతో ములకతైనట్టేనా.? అని పలు అనుమానాలకు తావిస్తుందని. వినికిడి.. చింతలకుంట. పై . వార్తలు.రాసిన చర్యలు మాత్రం చేపట్టని అధికారులు...అని.శీరీష కథనంతో.అక్షిత.లో బుధవారం వార్త. ప్రచురణ జరిగింది..ఇదే విషయం.పై దుండిగల్ గండి మైసమ్మ మండల తాసిల్దార్.టీ.సుచరిత.వెంటనే మొండికుంటలో జరిగిన ఎఫ్ టి ఎల్ లో అక్రమ నిర్మాణాన్ని పరిశీలన చేసి కూల్చివేతను చేపట్టాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి
కి సమాచారం అందించారు. తాసిల్దార్. ఆదేశాల మేరకు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి సిబ్బంది.తో కుంటల్లో అక్రమ నిర్మాణాన్ని భారీ కాంపౌండ్ వాల్ ను.పరిశీలన చేసి జెంట్ యాక్షన్ ఇరిగేషన్. రెవెన్యూ అధికారులు జెసిబి సాయంతో కూల్చివేతలు చేపట్టారు..దుండిగల్ గండి మైసమ్మ మండల తాసిల్దార్.టీ. సుచరిత మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు ఇంతటి వారినైనా.వారిపై కేసులు నమోదు చేస్తామని. హెచ్చరించారు. కూల్చివేతల్లో పాల్గొన్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు...

# గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి... ఏమ్మెల్యే



**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 24**

మేడ్చల్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలంలోని మాదారం మర్రిపల్లి గూడ గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం బుధవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మరిపెల్లి గూడెం గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ మాదారం గ్రామ సర్పంచ్ యాదగిరి ఉప సర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# అసభ్య పదజాలంతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు పల్లేటి వినోద్ కుమార్ అధ్వర్యంలో పంతంగి అజయ్ పై కేసు నమోదు భారత రాజ్యాంగ నిర్మాత డా?బి.ఆర్. అంబేద్కర్ పై అసభ్య పదజాలంతో బూతులు మాట్లాడుతూ గాంధీ ఎవర్రా అని పదే పదే మాదిగలని ముస్లింలను దూషిస్తూ అల్లర్లకు దారి తీసే విధంగా మునుగోడు నియోజకవర్గం తేరేటిపల్లి గ్రామ వాసి (పంతంగి అజయ్ )పై త్వరితగతిన సుమోటో కేసు ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నాంపల్లి ఎస్సైలచ్చిరెడ్డి కి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారికి ప్రోచహించే వారికి దేహ శుద్ధి తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ బీవీఎఫ్ కో కన్వీనర్ పల్లేటి రవి, బీవీఎఫ్ నాంపల్లి కన్వీనర్ దామెర సాయికుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి సైదులు, బిట్ సెల్ రమేష్, జహంగీర్, పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు ఈనెల హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన వనరుల కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సుకు రాష్ట్రంలోని మాదిగలు జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సంఘం నల్గొండ నియోజకవర్గ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు బుధవారం మాడుగుల పల్లిలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై పిలుపునిచ్చినారు దీనికి నియోజకవర్గంలో ఉన్న మాదిగ మేధావులు ప్రొఫెసర్లు లాయర్లు విద్యార్థి ఉద్యమ నాయకులు మహిళా నాయకురాల్లో అందరూ పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# అయోధ్య లో రాముడికి దళితులు పంపిన విరాళాలను వెనక్కి పంపడం దుర్మార్గం..

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

ఇటీవల అయోధ్యలో జరిగిన రాముడు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా రాజస్తాన్ రాష్ట్రంలో దళితులు పంపిన విరాళాలను తిరిగి వెనక్కి పంపడం దుర్మార్గమైన చర్య అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవనంలో జరిగిన కెవిపిఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయ మాట్లాడుతూ రాముడి పేరుతో రాజకీయాలు చేస్తున్న మనువాదులు అయోధ్య రాముడికి దళితులు పంపిన విరాళాలతో ప్రసాదం తయారు చేస్తే అపవిత్రమవుతుందని వెనక్కి పంపడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.దేశ మొదటి పౌరురాలు అయిన రాష్ట్రపతిని రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆహ్వానం పంపకపోవడం మనువాద బుద్ధిని తెలియజేస్తుందన్నారు. అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతిని అవమానించడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ప్రధానమంత్రి మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను మంటగల్పుతున్నాడని అన్నారు. మనువాద పాలకుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.మనువాదం పేరుతో దళితులపై జరుగుతున్న దాడులు ఎదుర్కోవాలని అన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, సుధాకర్ జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి,డి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలి

## యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ధికాయల అశోక్ ఓంకార్



**హైదరబాద్ అక్షిత ప్రతినిధి....**

మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని యంసీపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం రోజున ఓంకార్ భవన్, బాగ్ లింగంపల్లి,హైదరాబాదులో జరిగిన యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ ఓంకార్ మాట్లాడుతూ..ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత పరమైన రాజకీయాలకు పూనుకుందని అన్నారు.గత పది సంవత్సరాలుగా కార్పొరేట్,పెట్టుబడి దారి ఆర్థిక విధానాలతో పాటు మతోన్మాద విధానాలతో పాలన చేస్తూ దేశ ప్రజలపై ఆర్థిక భారాలను వేస్తూ..ముడా విశ్వాసలతో ప్రజలను మానసిక వికాంగులను చేస్తుందని ఆరోపించారు.మతాన్ని వ్యక్తి గత విశ్వాం నుండి మతం అంటే రాజకీయం అనే స్థాయికి బి జె పి పార్టీ ఎదిగిందని,ఇది భారత ప్రజాస్వామ్యానికి,లౌకిక విధానానికి ప్రమాదమని ఆరోపించారు.మతం పేరుతో బి జె పి ని, లౌకికత్వం పేరుతో కాంగ్రెస్ ను అలాగే వీటిని బలపర్చిన పెట్టుబడి దారి, బూర్జువా పార్టీలను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు.దేశ వ్యాపితగా తాజా రాజకీయ పరిణామలపై అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తన విధి విధానాలను చర్చించేందుకు పిబ్రవరి 2 నుండి 5 వరకు తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారిలో యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సమావేశాలు జరుపుతున్నామని తెలియజేశారు. అనంతరం యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని,రాష్ట్రంలో వామపక్ష ఐక్యత,సామాజిక న్యాయ సాధన కోసం సమావేశం తగిన నిర్ణయాలను చేసిందని అన్నారు.మతోన్మాద, పాసిస్టు విధానాలపై జనవరి 30న రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేయాలని, పబ్రవరి 14న అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ గారి ద్వితీయ వర్ధంతిని రాష్ట్రా వ్యాపితంగా జరుపాలని అలాగే ఉమ్మడి కార్మిక సంఘాల,యస్ కె యం ల పిబ్రవరి 16న గ్రామీణ బంద్ కార్యక్రమానికి యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సమావేశం నిర్ణయం చేసినట్లు తెలిపారు. కామ్రేడ్ జబ్బర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్,వస్కుల మట్టయ్య, గోనే కుమారస్వామి,పెద్దరపు రమేష్, ఏ.హంసారెడ్డి,మంద రవి,వి.తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.భాగ్యమ్మ,వి. సైదక్క, ఏ.పుష్ప,వి.రాగసుధా, మాస్ సావిత్రి,మైదంశెట్టి రమేష్,టీ. అనిల్ కుమార్,నర్రా ప్రతాప్, కుసుంభ బాపురావు,గుండెబోయిన చంద్రయ్య, పల్లె మురళి,పోతుగంటి పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి శాస్త్రజ్ఞులు

**-సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న ఎమ్మెల్యే అదనపు కలెక్టర్**

**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**



నేటి బాలలే రేపటి శాస్త్రజ్ఞులు అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయలని ఆ నైపుణ్యాన్ని గుర్తించి ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆదిలాబాద్ అర్బన్ %ఖ+దీఎ% విద్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్ ఫెయిర్) కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవితో పాటు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యాఅతిథిగా పాల్గొన్నారు. వారికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ , బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. అలాగే ఎమ్మెల్యేను, అదనపు కలెక్టర్ ను విద్యాశాఖ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. విద్యాశాఖ నిర్వచించే కార్యక్రమానికి ఫండ్స్ ప్రభుత్వం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని నా సొంతంగా అయిన ఖర్చు చేస్తానని బరోసానిచ్చారు. విద్యార్థులు జిల్లా స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ విద్యార్థులు ఆ దిశగా అప్డేట్ కావాలని అన్నారు. కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, ఎంఈఓ జయాశీల ఉపాధ్యాయులు, సిబ్బంది బీజేపీ నాయకులు ఉన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**

ఆడపిల్లలను రక్షిద్దం అడ పిల్లలను చదివిద్దం అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని కేజీబీవీ తాడ్వాయి జిల్లా బాలల పరిరక్షణ విభాగము వారి ఆధ్వర్యంలో న్యూట్రిషన్, వ్యక్తిగత పరిశుభ్రత రక్తహీనత వలన ఏర్పడే సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి బాలికలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా ఇంటర్ టెన్త్ విద్యార్థులను మూడు గ్రూపులుగా విభజించి మూడు విషయాలపై వర్క్ షాప్ నిర్వహించారు.వర్క్ షాప్ లో పిల్లలు చురుకుగా పాల్గొని వారి యొక్క ప్రతిభను కనపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో , జిల్లా బాలల పరిరక్షణ విభాగము సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రజిని, సఖి సెంట్రల్ అడ్మిన్ లావణ్య, అంగన్వాడీ టీచర్, కేజీబీవీ పాఠశాల టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో ఓ రైతు మృతి

**చేర్యాల,జనవరి 24 అక్షిత ప్రతినిధి:**



విద్యుత్ షాక్ కు గురై ఓ రైతు మృతి చెందిన ఘటన చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం. పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాడబోయిన మల్లయ్య (48) రోజు వారిలాగే బుధవారం ఉదయం తమ వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పశువులకు మేత తీసుకు వెళు న్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవ పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు.

# పోలీసు అధికారుల సమీక్షా సమావేశం

**- పనిలో నైపుణ్యం ఉండాలి, టీమ్ గా పని చేయాలి.**

**- మహిళా సంభంద కేసుల్లో అలసత్వం ఉండొద్దు.**

**సిబ్బందికి ఆదేశాలు చేసిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

జిల్లా పోలీసు కార్యాలయం నందు ఈ రోజు ఎస్పీ రాహుల్ హెగ్డే అదనపు ఎస్పి నాగేశ్వరావు తో కలిసి పోలీసు అదికారుల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. గత నెలలో జరిగిన కేసుల నమోదు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, కోర్టు విధులు, కేసుల్లో శిక్షల అమలు, క్వాలిటి ఆఫ్ ఇన్వెస్టిగేషన్, %జజుచీూ% అన్-లైన్ అప్లోడ్, %వ%-పెట్టి కేసులు, %వ%-చలాన్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ అప్డేట్ లాంటి అమశాలపై చర్చించి సూచనలు చేయడం జరిగినది. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి అని లకు, లకు తెలిపినారు. లు నిత్యం పర్యవేక్షణచేయాలని అన్నారు. మహిళా సంభందిత కేసుల్లో ముఖ్యంగా మిస్సింగ్ కేసుల్లో అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలని, మహిళా బాదితులకు త్వరితగతిన న్యాయం జరగి, నేరస్తులకు శిక్షలు పడితే మహిళలపై జరిగే దాడులు, నేరాలు తగ్గుతాయి అని అన్నారు, మహిళలకు బారోసా రక్షణ పెరుగుతుంది అని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రణాళిక ప్రకారం పని చేయాలి అని ఆదేశించారు.ఎప్పటికప్పుడు పనిలో నైపుణ్యం సాధించాలని, అందరూ ఒక టీమ్ గా పని చేసి లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. పోలీసు పని విభాగాలను, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం ను సమర్థవంతంగా నిర్వర్తించాలి, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరినారు.ఈ కార్యక్రమం నందు %ఱఞూ% లు నాగభూషణం, ప్రకాష్, %ఱజ=దీ ఱఞూ% రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు రాజేష్, మహేష్, %జఞూ% ఇన్స్పెక్టర్ నాగార్జున, %జ×% లు శివ శంకర్, రాజశేఖర్, మురారి, రాము, వీర రాఘవులు, %వా×% లు సిబ్బంది ఉన్నారు.



# పన్ను చెల్లించని షాపును సీజ్ చేసిన బల్దియా అధికారులు....

## రెడ్ నోటీసు అందజేసిన స్పందించని యాజమాన్యం...

## దుకాణాన్ని సీజ్ చేసి పెనాల్టీ విధించిన రెవిన్యూ అధికారులు...

**వరంగల్, అక్షిత బ్యూరో:**



గత రెండు సంవత్సరాలుగా పన్ను చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న షాప్ కు రూ. 80,448 పెనాల్టీ విధించి అట్టి దుకాణాన్ని సీజ్ చేసినట్లు బల్దియా రెవిన్యూ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి యూసుఫోద్దిన్ మాట్లాడుతూ నగరవాసులు పన్నులు నకాలంలో చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న పన్నులను వెంటనే చెల్లించాలని లేనిచో మునుసిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకొని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. లష్కర్ బజార్ కు చెందిన ఇండియన్ టేరైయిన్ నిర్వాహకులు గత 2 సం.నుండి బల్దియా కు పన్ను చెల్లించడం లేదని,పలు మార్లు పన్ను చెల్లించాలని కోరడం జరిగిందని, అయినను స్పందన లేకపోవడం వల్ల రెడ్ నోటీసు జారీ చేశామని అయినను ఫలితం లేకపోగా కమీషనర్ ఆదేశం మేరకు అట్టి షాప్ ను సీజ్ చేయడం జరిగిందని ఆర్ ఓ తెలిపారు. కార్యక్రమం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ భరత్ చంద్ర,బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యను విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలి.




**కొండపాక జనవరి 24 అక్షిత న్యూస్.**

కొండపాక మండలంలోని రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల చేరాలని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాదేవి ఆదేశాలతో కొండపాక మండల కేంద్రంలోని బాలుర మరియు బాలికల హైస్కూల్, సిరిసినగండ్ల, దుద్దెడ, అంకెరెడ్డి పల్లి హైస్కుళ్లను సందర్శించి, ఇంటర్ ప్రభుత్వ విద్య వివరాలు మరియు కళాశాలలో ఉన్న వసతుల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇంటర్ విద్యను అందరూ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది యొక్క సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వము ఇచ్చే స్కాలర్షిప్ మరియు మెరిట్ స్కాలర్షిప్ మరియు ఎంసెట్ ఉచిత శిక్షణ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని వారు అన్నారు. అవగాహన లేకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేరి వేలకు వేల ఫీజులను కట్టే అవసరం లేకుండా మండల కేంద్రంలో దగ్గర్లో ఉన్న విశాలమైన ప్రశాంత వాతావరణం కలిగి అన్ని సౌకర్యాలు ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరంల కొరకు చేరాలని అధ్యాపకుల బృందం సూచించారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, శ్రీ లీల, రాములు అనిత, గాదె వెంకన్న సత్యనారాయణ శ్రీదేవి పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట దామోదర్ రెడ్డి**

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**



రైతుబంధు డబ్బులు పడలేదు అని అన్న వారిని చెప్పుతో కొట్టాలని అసభ్యకరంగా మాట్లాడినటువంటి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రైతులకు బేషారతుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఖాతాలో రైతుబంధు జమ చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రైతుబంధు వేయకుండా పైగా రైతులను చెప్పుతో కొట్టాలి అనడం సిగ్గుచేటని... రైతులు మీకు ఓట్లు వేసి అధికారం కట్టబెట్టింది చెప్పు దెబ్బలు తినడానికి కాదని మీ పాలన సరిగ్గా ఉండి ప్రజలందరూ బాగుంటారని ఆశించి మీకు అధికారం కట్టబెట్టారు అన్న విషయాన్ని మీరు గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కట్ట దామోదర్ రెడ్డి తెలిపారు.నవంబర్ నెలలో పడాల్సిన రైతుబంధు డబ్బులు మరి నేటి వరకు కూడా పడనట్లయితే రైతులు కచ్చితంగా ప్రశ్నిస్తారు అని ప్రశ్నించిన వారికి మీ వైఫల్యం యొక్క కారణాలు చెప్పాలి గాని ఈ విధంగా అహంకారపూరితమైన మాటలు అనడం సబబు కాదు అని అన్నారు..రబీ సీజన్ ప్రారంభమై రైతులందరూ వరి నాట్లు వేసుకొని నెల రోజులు గడుస్తున్నప్పటికీ నేటి వరకు రైతుల ఖాతాలో రైతుబంధు డబ్బులు జమ కాకపోవడంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపాలను ఆశ్రయించి రైతుల నష్టపోవాల్సిన పరిస్థితి మీ ప్రభుత్వం వలన ఏర్పడిందని ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి కానీ అనాలోచితంగా అహంకారపూరితంగా మాట్లాడటం సమంజసం కాదని అన్నారు మీరు అన్నటువంటి మీ మాటలను వెనక్కి తీసుకొని రైతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గం లోని బేగంపేట డివిజన్ మాతాజీ నగర్ లో గత వారం రోజులుగా డ్రైనేజీ వాటర్ పొంగి పొర్లాటంతో స్థానికంగా ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి మాతాజీ నగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మాతాజీ నగర్ లో డ్రైనేజీ పొంగిపొర్లడంతో సమస్యలు పరిశీలించి మాతాజీ నగర్ వొంపులో ఉండడం వల్ల సనత్ నగర్ పై భాగంలో ఉండడం వలన పైనుండి వస్తున్న నీరు, డ్రైనేజీ నీళ్ళు, క్రింది భాగంలో నిలిచిపోతుందని అదేవిధంగా డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ సగభాగం వరకు పైప్ లైన్ ఏర్పాటు చేశామని మిగిలిన భాగం నూతన పైపులను ఏర్పాటు చేసి సత్వరమే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు , సురేష్ యాదవ్, రాజయ్య , స్థానికులు పాల్గొన్నారు.



# రైళ్లు ఆగక ప్రయాణికుల ముప్పు తిప్పలు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 24**

ఘట్కేసర్ స్టేషన్ మీదుగా సుమారు నిత్యం 100కు పైగా రైళ్లు ప్రయాణిస్తుంటాయి కానీ మన దరిద్రం ఏమిటంటే అనేక ఎక్స్ ప్రెస్ రైళ్లు ఘట్కేసర్ స్టేషన్ వద్ద ఆగకపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలందరూ సికింద్రాబాద్, కాచిగూడ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. ఎక్స్ ప్రెస్ రైళ్లకు ఇక్కడ రైల్వే స్టాప్ అందుబాటులోకి తీసుకొస్తే పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందనిఅని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.




# జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అభినవ్ అభిలాషను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేతలు..

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ ని కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పూర్తిస్థాయిలో జనసేన పార్టీకి సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్,నాగేంద్ర , కె లక్ష్మణరావు,పండుగ సూర్య,రతన్, వేముల మహేష్ ,పసుపులేటి ప్రసాద్ ,సుబ్బు ,శ్రీనివాసరావు ,మధు, వీర మహిళలు ముంతాజ్ , రాధిక , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్ల, అధికారుల పైన సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.

## – కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)జిల్లా కార్యదర్శి




**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై సిటింగ్ జడ్జితో ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపి, దానికి కారకులైన కాంట్రాక్టర్లు, అధికారులు,గత అధికార పార్టీ నాయకుల పైన చర్యలు తీసుకోవాలని,పట్టణంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ 2014 బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి 2023 ఎలక్షన్ల వరకు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ప్రతి అభివృద్ధి పనుల కాంట్రాక్టును కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డికి,అతని అనుచరులకు అప్పగించినారు. ఇతనికి గతంలోని అధికార పార్టీ నాయకులు, అధికారులు అండగా నిలిచి అభివృద్ధి పనులన్నిటిలో నాణ్యత లేకుండా నకిలీ పనులు జరిగెలా సహాయ పడి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఈనాడు ఆఫీసు నుండి ఎస్వి డిగ్రీ కాలేజ్ వరకు జరిగిన రోడ్డు వెడల్పు పనులు నాణ్యత కోల్పోయి అక్కడక్కడ గుంతలు ఏర్పడుతున్నాయి అన్నారు. ఈ రోడ్డు పనిని అనేక సంవత్సరాలు పెండింగ్ లో ఉంచి చివరికి ఎలక్షన్ల ముందు ఇబ్బడి ముబ్బడిగా చేసి నాణ్యత లేకుండా పోశారన్నారు. అదేవిధంగా సద్దలచెరువు గత ఎనిమిది సంవత్సరాల నుంచి పని చేస్తూనే ఉండి ఈరోజు వరకు పూర్తిగా కాకుండా మిగిలించారు. దీని పని మొత్తంలో కూడా నాణ్యత లోపమే కనిపిస్తుంది. ఈ కాంట్రాక్టర్లు ఏ పని చేసిన అక్కడ అవినీతి రాజ్యమేలుతుంది అన్నారు. ప్రతి అభివృద్ధి పనులు నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుంది.రోడ్లతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, పుల్లారెడ్డి చెరువుకు వెళ్లే మురికి నీటిని శుద్ధి చేసే ప్లాంట్,ఇతర అన్ని అభివృద్ధి పనుల్లో మరియు సిసి రోడ్ల తో సహా అవినీతి జరిగిందని అన్నారు ఆరోపించారు. ఈ అవినీతిపై సిటింగ్ జడ్జితో ఎంక్వైరీ కమిటీ వేసి, విచారణ జరిపించి, అవినీతి కారణమైన కాంట్రాక్టర్లను, అధికారులను, గత అధికార పార్టీ నాయకులను కఠినంగా శిక్షించి, వారు తిన్న అవినీతి సొమ్మును వెలికి తీసి, ప్రజా అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు.ఇదే విషయంపై మేము గతంలో కలెక్టర్ గారికి, మున్సిపల్ కమిషనర్ గారికి %=చా% ద్వారా వివరాలు అడిగాము కానీ ఈరోజు వరకు ఎలాంటి వివరాలు ఇవ్వలేదు. విచారణ జరపలేదు. అందుకే ఈరోజు మునిసిపాలిటీ ఆఫీసు ముందు ధర్నా చేయడం జరిగింది.పదిహేను రోజుల్లో దీనిపైన ఎంక్వయిరీ కమిటీ వేయించకపోతే మా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చించారు. అదే విధంగా తక్షణమే పట్టణంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ,పార్టీ డివిజన్ నాయకులు వీరబోయిన రమేష్, ఎస్కే సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, ఐఎఫ్టియు నాయకులు వాజీద్, చిత్తలూరి లింగయ్య, లక్ష్మి,పద్మ,రాజేష్, చిరంజీవి, గౌరమ్మ,లక్ష్మి,చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే రాష్ట్ర కాంగ్రెస్ బూత్ స్థాయి ఏజెంట్ సమావేశంకు పార్టీ శ్రేణుల పిలుపు

**చేర్యాల,జనవరి 24 అక్షిత ప్రతినిధి:**



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం, సమన్వయ పరిచే కార్యక్రమం ఏర్పాటు లో భాగంగా జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశంలో జనగామ నియోజకవర్గ పరిధిలోని ప్రతి బూత్ నుంచి అధ్యక్షులు, మండల అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ తో పాటు తదితర ప్రజాప్రతినిధులు నేడు 25వ తేదీ మధ్యాహ్నం 2.00గంటలకు ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా పాల్గొనే సమావేశంలో ప్రతిఒక్కరు పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 253 మందిపై కేసులు

## -నెంబర్ ప్లేట్ లేని, సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వాహనాలపై కేసులు-ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేయడంతో పాటు న్యాయస్థానంలో జరిమానా/శిక్షలు పడేలా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల నగరంలో ప్రతిరోజు నగరంలో స్పెషల్ డ్రైవ్ ద్వారాసైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారితో పాటులైసెన్సు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై కేసులు నమోదు.అదేవిధంగా డ్రంకెన్ డ్రైవ్స్ తనిఖీలు చేపడుతునట్లు తెలిపారు.ఈ ఏడాది జనవరి నెలలో చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలో 253 మంది మద్యం మత్తులో పట్టుబడినట్లు తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడితే కౌన్సెలింగ్ ఇచ్చి కోర్టుకు సబ్మిట్ చేస్తున్నామనితరచూ పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టీఏ ఆఫీసర్లకు లెటర్ పెడుతున్నామని తెలిపారు.గత ఏడాది ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో 6309 మంది వాహనదారులపై కేసులను నమోదు చేశారని. వీరిపై అభియోగాలు మోపి చార్జిషీటు దాఖలు చేయడంతో వాహనదారులకు రూ.33,51,890/- జరిమానా శిక్షను విధించినట్లు తెలిపారు.


# నేడు జరిగే రాష్ట్ర కాంగ్రెస్ బూత్ స్థాయి ఏజెంట్ సమావేశంకు పార్టీ శ్రేణుల పిలుపు

**చేర్యాల,జనవరి 24 అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం, సమన్వయ పరిచే కార్యక్రమం ఏర్పాటు లో భాగంగా జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశంలో జనగామ నియోజకవర్గ పరిధిలోని ప్రతి బూత్ నుంచి అధ్యక్షులు, మండల అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ తో పాటు తదితర ప్రజాప్రతినిధులు నేడు 25వ తేదీ మధ్యాహ్నం 2.00గంటలకు ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా పాల్గొనే సమావేశంలో ప్రతిఒక్కరు పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.




# కల్వర్టు రోడ్డును సందర్శించిన సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి

చేర్యాల(మద్దూరు),జనవరి 24 అక్షిత ప్రతినిధి:

మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గత సంవత్సరం భారీ వర్షాలకు కొట్టుకుపోయిన కల్వర్టు రోడ్డును సందర్శించిన సిపిఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లంపట్ల నుంచి కూటిగల్ కు వెళ్లే బిటి రోడ్డు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారిందని,ఈ రోడ్డు మీదుగా రోజు వేలాది వాహనాలు వెళ్తూ ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు.ప్రస్తుతము కొమరవెల్లి జాతరకు వరంగల్ ఖమ్మం హుజురాబాద్ జిల్లాల నుండి ఇదే రోడ్డు మీదుగా వేలాది వాహనాలు వెళుతున్నాయని అలాగే ఫిబ్రవరిలో సమ్మక్క సారలమ్మ జాతరకు కూడా హైదరాబాద్ మెదక్ సంగారెడ్డి సిద్దిపేట ప్రాంతాల నుండి కూడా ఈ రహదారి మీదుగా వెళ్తుంటారని తెలిపారు. ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించి సంవత్సరం గడుస్తున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంతో నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీఎస్ జెఏ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ**

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి**

**లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తాం**

**రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గల కిరాణం మర్చంట్ భవనంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి ప్రతి సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికీ సొంత ఇండ్లు లేక అధ్యయనల్లో కాలం గడుపుతున్న జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారన్నారు. అన్ని ప్రభుత్వాలు జర్నలిస్టులను వాడుకొని వదిలేసేవి గానే ఉన్నాయి జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచన చేసే ప్రభుత్వాలు కనిపించట్లేదు అన్నారు. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఉచిత హెల్త్ కార్డులు ఇంటి స్థలాలు లేదా ప్రత్యేక ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ గుర్తింపు కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు (ప్రెస్ క్లబ్)నిర్మాణాలు చేయాలని డిమాండ్ చేశారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు



ఉచితంగా సేవ చేస్తున్న వర్కింగ్ ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఉచిత విద్యుత్తు ప్రతి ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఇదే వృత్తిని నమ్ముకొని ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న తమకు వార్తల సేకరణ కోసం ప్రతిరోజు లీటర్ పెట్రోల్ ఫ్రీగా పోసే విధంగా ప్రత్యేక కార్డులు జారీ చేయాలన్నారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కారం దిశగా ప్రభుత్వాలు కృషి చేయకపోతే అన్ని అసోసియేషన్లను యూనియన్లను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గట్టిగుండ్ల రాము,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొరివి సతీష్ యాదవ్,ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి,సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగబాబు, సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు బరి గల విజయ్ కుమార్,గరిడేపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి సైదయ్య,సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు పడిసిరి వెంకట్, సూర్యాపేట పట్టణ ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుసూదన్,సహాయ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు హాజరు కానున్న 9141 మంది విద్యార్థులు...!

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులు 4360, రెండవ ఏడాది విద్యార్థులు 4781 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.



ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు రెండు సెషన్లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరగనున్నాయన్నారు. రెండవ శనివారం, ఆదివారాలు కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ పరీక్షలకు 18 సెంటర్లను కేటాయించినట్లు తెలిపారు. పర్యవేక్షకులను, ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షల కోసం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ శ్రీనివాస్, డిఈఓ రాము, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, ఆర్టీసీ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న పాల్గొన్నారు.

# మెట్రో ఈవినింగ్స్ -2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మెట్రో ఈవినింగ్స్ తెలుగు దినపత్రిక క్యాలెండర్ - 2024 ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిన్న ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. నిజాలను నిర్భయంగా వెలికి తీసే విషయంలో పత్రికలు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్రో ఈవినింగ్స్ దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో కొణతాలపల్లి నాగేశ్వరరావు జర్నలిస్టు మిత్రులు ప్రజాబలం బ్యూరో ప్రభాకర్ రెడ్డి అక్షిత పత్రిక బ్యూరో ఖాసీం ఉత్కంఠం పత్రిక ఎడిటర్ ఉత్కంఠం శ్రీను సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంపి గాయత్రి రవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారిశెట్టి వెంకటేశ్వరరావు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మధినం వేడుకలు ఖమ్మం నగరంలోని వద్దిరాజు క్యాంపస్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు వద్దిరాజు రవిచంద్ర ని కలిసి పుష్పగుచ్చం అందించి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మారిశెట్టి మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని అకాంక్షించారు.

## బైండ్ల భవనీయ సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా బచ్చలి బాలకిషన్ నియామకం

చిన్నకోడూర్,జనవరి 24 అక్షిత న్యూస్ : బైండ్ల భవనీయ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రమైన చిన్నకోడూరులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని.రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి గణేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బచ్చలి బాబు హాజరయ్యారు.మేరకు బైండ్ల భవనీయ సంఘం జిల్లా అధ్యక్షుడు మారపాక శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భరత్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ. గ్రామాల్లో రేణుక ఎల్లమ్మ పట్నాలకు సంబంధించి ఒగ్గు పూజారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ దేవతల పూజారులైన బైండ్ల పూజారులకు మాత్రమే అమ్మవారికి పట్నాలు వేసే హక్కు ఉందని అన్నారు. ఇప్పటి నుండి ఒగ్గు పూజారుల ఆగడాలను నియంతిస్తామని వెల్లడించారు. బైండ్ల జాతి అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అమలయ్యే ఆరు గ్యారంటీలను బైండ్ల పూజారులకి చేరే విధంగా సంఘం పాటుపడుతుందని. ఈ సందర్బంగా తెలియజేశారు. బైండ్లల సమస్యలపై పోరాడుతామని, బైండ్లల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గం ఎన్నికకు సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి సుధాకర్ ,జిల్లా కార్యదర్శి మిట్టపల్లి ప్రసాద్, జిల్లా కోశాధికారి మిట్టపల్లి రాంబాబు,సలహాదారు మిట్టపల్లి రాజయ్య, బైండ్ల కుల బాంధవులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సలహాదారులుగా బచ్చలి యాదగిరి,మిట్టపల్లి మహేష్, ఉపాధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి అంజి, ప్రధాన కార్యదర్శిగా బచ్చలి బాలకిషన్, కార్యదర్శులుగా మిట్టపల్లి పర్షరాములు,మిట్టపల్లి భాను, కోశాధికారి మిట్టపల్లి నవీన్, సహాయ కార్యదర్శులుగా బచ్చలి అభిలాష్,మిట్టపల్లి ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి రాజు, మిట్టపల్లి అశోక్, మిట్టపల్లి మహేష్, మిట్టపల్లి ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బైండ్ల సంఘం కుల పెద్ద మనుషులు నర్సయ్య, ఎల్లయ్య, కిషన్, వంశీ తదితరుల పాల్గొన్నారు.



# వృద్ధాప్యంలో తోడుగా నిలవండి

## పెన్షనర్ల డైరీని ఆవిష్కరించిన డిడి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వృద్ధాప్యంలో ఒకరికొకరు తోడుగా నిలుస్తూ సమస్యలను అధిగమిస్తూ జీవన యానం సాగించాలని ఖమ్మం ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆర్థిక ఆరోగ్య పరమైన ఇబ్బందుల్లో ఒకరికొకరు కుటుంబ సభ్యుల్లా తోడుండాలని ఆ ఐక్యతే వృద్ధాప్యంలోను కొత్త బలాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. బుధవారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ డైరీని వాల్ టేబుల్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సంఘాల్లో పని చేయడం ద్వారా సమాజానికి ఉపయోగం జరగడంతో పాటు వ్యక్తిగత వ్యాపకం మంచి ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయమన్నారు. వ్యక్తులుగా కంటే సంఘటితంగా పని చేయడం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం సులభమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని -సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప కోశాధికారి డి. ఎల్లయ్య ఆడిటర్లు రవీంధర్ బాబు దుర్గా ప్రసాద్ నగేష్ ప్రసన్న రేష్మా పెన్షనర్స్ అసోసియేషన్ ఖమ్మంజిల్లా యూనిట్ అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కె. కృష్ణమూర్తి కోశాధికారి వెంకటేశ్వరరావు సలహా దారులు అబ్దుల్ నయిం అబ్దుల్ జబ్బార్ సత్యనారాయణ కె. శరత్ బాబు జి శ్రీనివాసరావు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల రవి వర్ధంతికి కోదాడ నుండి తరలి వెళ్లిన టిడిపి నాయకులు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఈరోజు తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి ప్రజల ఆరాధ్య దైవం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు కీర్తిశేషులు పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి కి ఈరోజు వారి స్వగ్రాహం అయిన అనంతపురం జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల రవీంద్ర వర్ధంతికి కోదాడ నుండి తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు. ఉన్నం హనుమంతరావు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు. పిట్టల శోభన్ బాబు .షేక్ హబీబ్ .ఏటుకూరి సురేష్ . గుంటుపల్లిశ్రీనివాసరావు హాజరై ఘనంగా నివాళులర్పించడం జరిగినది ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పరిటాల ప్రజలకు చేసిన సేవలగుర్తుంచుకుని ఈరోజు ఆయన వర్ధంతికి వేలసంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి నారు అని వారు తెలిపారు ఈ సందర్భంగా అక్కడకి వచ్చిన వేలాది మందికి అభిమానులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది.

## ఏనుమాముల 100 ఫీట్ల రోడ్ లో అక్రమ నిర్మాణములు కూల్చివేత

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా పరిధి ఎనుమానుల 100 ఫీట్ రోడ్ ప్రాంతంలో లో అక్రమం గా కబ్జా చేసి నిర్మించిన కట్టడాన్ని బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్,డి ఆర్ ఎఫ్ విభాగాలు పోలీస్ వారి సహాకారం తో కూల్చివేసినట్లు సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. ఈ సందర్భం గా సి పి మాట్లాడుతూ కమీషనర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుందని, ఏనుమాముల వంద ఫీట్ ల రోడ్డు ప్రాంతం లో రోడ్డు ను ఆక్రమించుకొని అక్రమం గా ఇంటి నిర్మాణం చేసిన యజమానికి నోటీసులు జారీ చేయడం జరిగిందని, వారి నుండి ఎలాంటి వివరణ రాలేదని,అట్టి ఇంటి కి తాళం వేసి ఉండడం తో బుధవారం పోలీసు వారి సమక్షం లో వీడియో రికార్డింగ్ ద్వారా పంచనామా నిర్వహించి కూల్చివేయడం జరిగిందని,అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని,నిబంధనలకు లోబడి అనుమతులు పొంది నిర్మాణాలు చేయాలని ఈ సందర్భం గా ఏ సి పి తెలిపారు.

# డివిజన్లో మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయండి... కార్పొరేటర్ రోజా దేవి

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



వివేకానంద నగర్ డివిజన్లో మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. వివేకానంద నగర్ కాలనీలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సేవరేజ్ బోర్డు డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రియాంక, జిహెచ్ఎంసి ఏఈ ఆశ లతో కలిసి వివేకానంద నగర్ కాలనీలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో మంజూరు అయిన సివరేజ్ లైన్స్, సీసీ అండ్ బీటీ రోడ్స్ పనులను కాంట్రాక్టర్స్ తోటి మాట్లాడి తొందరగా చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రామ చంద్ర రావు,హిమగిరి రావు, రవికుమార్,వివేకానంద నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎస్.ఎఫ్.ఎ సుదర్శన్, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై అగ్రవర్ణాల వివక్షకు అడ్డుకట్ట వేయాలి

**-దళిత చైర్పర్సన్ పై అవిశ్వాసాన్ని వెనక్కు తీసుకోవాలి**

**మున్సిపల్ చైర్మన్ రేసులో ఉన్న 31వ కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి నివాసం ఎదుట దళిత మహిళల బైఠాయింపు**





**సూర్యాపేట/అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట మున్సిపాలిటీ చరిత్రలో ఓ దళిత మహిళ చైర్పర్సన్ పై అవిశ్వాసం పెట్టడం అగ్రవర్ణాలకు దళితుల పట్ల, మహిళల పట్ల ఉన్న వివక్షతను తెలియజేస్తుందని మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ అన్నారు. దళిత మహిళా చైర్పర్సన్ పై పెట్టిన అవిశ్వాసాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో చైర్మన్ రేసులో ఉన్న 31 వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి నివాసం ముందు మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి బైఠాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు దళిత చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన పెరుమాళ్ళ అన్నపూర్ణ నాలుగేళ్ల కాలంలో ఎలాంటి అవినీతి లేకుండా అందరికీ అందుబాటులో ఉండి పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిందన్నారు. రెండేళ్ల కరోనా కాలంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రతి చిన్న విషయానికి స్పందించిందని అన్నారు. అగ్రవర్ణాలకు చెందిన నాయకులు దళితుల పట్ల వివక్షను ప్రదర్శిస్తూ మహిళ అని చూడకుండా ఇలా దళిత మహిళను పీఠంపై నుంచి దింపేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దళిత బిడ్డ పట్ల ఇలా చేయడం సరికాదని అవిశ్వాసాన్ని వెనక్కు తీసుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు దళిత చైర్ పర్సన్ పై పెట్టిన అవిశ్వాసాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో అవిశ్వాసానికి మద్దతు పలికే ప్రతి కౌన్సిలర్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ కు మద్దతుగా కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి ఇంటి వద్దకు పెద్ద ఎత్తున మహిళలు చేరుకోగా పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో పోలీసులు కలగజేసుకుని మహిళ కానిస్టేబుళ్ళచే మహిళలను అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళ నాయకురాలు బొడ్డు రజిని,కంచె సరిత, జయమ్మ ,షేక్ భాను శ్రీ, బోలెద్దు విజయ, వాంకుడోత్ నీలమ్మ, దళిత మహిళ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన రమాదేవి

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జెసిబి రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా రమాదేవిస్టోర్ రూమ్ స్టాక్ రిజిస్టర్ టైలెట్స్ సంబంధించిన ఏరియా మొత్తం సందర్శించి సంత్రుప్తి వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా టీచర్ల రిజిస్టర్స్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సుజాత ఉపాద్యాయులు ఉన్నారు.

